SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

302195

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 114



విజయవాడ, శనివారం 24-7-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 8 పైసలు

కచ్ ఒప్పందంపై ఇందిరాగాంధీ, మొరార్జీ ప్రభృతుల విమర్శ

కొన్ని నిబంధనలు దేశానికి నష్టదాయకమని ప్రకటన

బాడవ ప్రాంతంలో పాక్ పోలీసు గస్తీపై శాస్త్రి సమర్థన : మరల ప్రధాని వివరంగా ప్రకటన చేయాలని కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం

బెంగుళూరు, జూలై 23 :

కచ్ యుద్ధవిరమణ ఒప్పందంపై నేడు కాంగ్రెస్ కార్యవర్గం సమావేశంలో తీవ్రవాదోప వాదాలు జరిగాయి. ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒప్పందాన్ని సమర్థించారు. ఒప్పందంలోని కొన్ని నిబంధనలను శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ మొరార్జీ దేశాయి, శ్రీ కృష్ణమీనన్ ప్రభృతులు నిశితంగా విమర్శించారు.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం రేపు ఇక్కడ సమావేశమైనప్పుడు, భారత్—పాకిస్తాన్ మధ్య జరిగిన కచ్ యుద్ధవిరమణ ఒప్పందంపై ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ఒక ప్రకటన చేస్తారు.

ఈ అంశంపై కాంగ్రెస్ కార్యవర్గం నేడు సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం జరిగింది.

అంతర్‌రాష్ట్రాల మధ్య సుహృద్భావం, పంథాలో ఐక్యత మొదలయిన అంశాలపై తీర్మానాలు ఆమోదించారు. వీటిని ఎ. ఐ. సి. సి. సమావేశముందు వుంచుతారు.

అనధికార తీర్మానాలను పరిశీలించేందుకై 25 వ తేదీ ఉదయం తిరిగి కార్యవర్గం సమావేశమవుతుంది.

నేడు జరిగిన 7 గంటల చర్చలలోను దాదాపు సగంసేపు కచ్‌యుద్ధవిరమణ ఒప్పందంపైన చర్చసాగింది.

చర్చను ప్రారంభించిన విదేశాంగశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఒప్పందంలోని ముఖ్యాంశాలను వివరించినట్లు తెలుస్తున్నది.

మొత్తంమీద ఒప్పందాన్ని సమర్థించినప్పటికీ, మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయితోసహా కొంతమంది సభ్యులు ఒప్పందంలోని కొన్ని నిబంధనలను తీవ్రంగా విమర్శించారు. ఆ నిబంధనలు చెడుసంప్రదాయాన్ని ఏర్పాటు చేశాయని లేదా దేశానికి లాభదాయకంగా లేవని వారు విమర్శించారు.

ఈ సభ్యులు శ్రీ స్వరణ్‌సింగ్ ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని త్రోసిపుచ్చినట్లు తెలుస్తున్నది. తర్వాత ప్రధానమంత్రి ప్రకటన చేయడానికి సుముఖంగా కార్యవర్గం నిర్ణయించింది.

శ్రీమతి ఇందిరాగాంధి, డా. రామనుభాగ్ సింగ్, శ్రీ కృష్ణమీనన్ ప్రభృతులు ఒప్పందాన్ని విమర్శించారు.

ప్రధానమంత్రి చర్చకు సమాధానమిస్తూ ఒప్పందాన్ని సమర్థించారు. సంప్రదింపులు జరగడానికిముందు, గత జనవరి ఒకటవతేదీ నాటికివున్న యథాపూర్వస్థితిని ఈ ఒప్పందం పునరుద్ధరిస్తుందని ఆయన అన్నారు.

యథాపూర్వస్థితిని పునరుద్ధరించడంలో ఒక భాగంగా డింగ్—సురాయ్ ప్రాంతంలో పాక్ పోలీసులు గస్తీతిరగడానికి భారత్ అంగీకరించిందని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ట్రిబ్యునల్ నియామకానికి రూపొందించిన నిబంధనవల్ల దేశసార్వభౌత్వానికి ప్రతిపత్తికి భంగంకలగదని శ్రీ శాస్త్రి వక్కాణించినట్లు తెలుస్తున్నది.

సరిహద్దు వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోడానికి భారత్ సూత్రప్రాయంగా అంగీకరించిందని పాక్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మడం పొరపాటని ఆయన అన్నారు.

1965 జూన్ 30వ తేదీన భారత పాకిస్తాన్‌ల మధ్య జరిగిన ఆ ఒప్పందంలో కొన్ని నిబంధనలు భారత్‌కు నష్టదాయకమని పేర్కొంటూ శ్రీ మొరార్జీదేశాయ్ అభ్యంతరం తెలిపారని తెలుస్తున్నది.

ప్రధాని శ్రీ శాస్త్రి ఆ విమర్శలకు సమాధానం చెబుతూ, 1965 జనవరి 1వ తేదీనాటికి పూర్వస్థితిని పునరుద్ధరించిన పిమ్మటనే చర్చలు జరగాలనే భారత వాదాన్ని ఆ ఒప్పందం ధృవీకరించిందని అన్నారు.

ఆ ఒప్పందంరీత్యా ట్రిబ్యునల్ ఏర్పాటుమగురించి వివరిస్తూ ఆమధ్యవర్తి సంఘం భారత—పాకిస్తాన్‌లనివేదించేపత్రాలాధారంగానే కచ్‌సింధ్ సరిహద్దును నిర్ధారణ చేస్తుందనీ, శ్రీ శాస్త్రి అన్నారు. పాకిస్తాన్ అన్యాయం చెబుతున్నట్లుగా సరిహద్దు వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వ సూత్రానికి భారత్ అంగీకరించినట్లుగా భావించడం పరికాదని, శ్రీ శాస్త్రి అన్నారని తెలుస్తున్నది.

కాంగ్రెసులో తగవులు తీర్చేందుకు సంఘాలు

—కార్యవర్గం సూచన

బెంగుళూరు, జూలై 23— కాంగ్రెసు వాదులలో తలఎత్తే ఏభేదాలను తొలగించేందుకు కార్యవర్గం పరిష్కార సంఘాలను ఏర్పాటు చేయాలనీ, పరిష్కార సంఘ సభ్యుల జాబితా నొకటి తయారుచేసి ఆయా సందర్భాలలో ఆ జాబితానుండి కాంగ్రెసు అధ్యక్షుడు బోర్డులను ఏర్పాటు చేయాలనీ ఎ. ఐ. సి. సి. సిఫార్సు చేసింది.

సంస్థ సమైక్యత అనే విషయంపై చేసిన తీర్మానంలో ఈ విధంగా పేర్కొన్నారు :

కాంగ్రెసు సంస్థలో విశ్వాసం వుంచి భారత ప్రజలు ఈ సంస్థకే విశేషంగా మద్దతు యిస్తున్నారు. ప్రజలు చూపుతున్న అభిమానానికి ప్రతిగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించుకొనవలసిన అవసరం కాంగ్రెసుకు ఎంతేనా వున్నది. ఈ సందర్భంలో సంస్థలో కొన్ని వర్గాలు ఏర్పడి కలతలు ఎక్కువగావటం పట్ల అఖిలభారత కాంగ్రెసు సంఘం అందోళన చెందుతున్నది.

ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై నడిచేసే ఒక సంస్థలో ఏభేదాలు అభిప్రాయ భేదాలు తలఎత్తటం సహజం. అయితే సంస్థలో వ్యక్తిగత ద్వేషాలు, వర్గ ద్వేషాలు అధికం కావటం దురదృష్టకరమని అఖిలభారత కాంగ్రెసు సంఘం అభిప్రాయం. అందుచేత సంస్థ శ్రేయస్సు, దేశ శ్రేయస్సు దృష్ట్యా అటువంటి విభేదాలు వుండటం ఎంత అనర్థదాయకమో గ్రహించి వీటిని తొలగించుకొనేందుకు కాంగ్రెసువాదులందరు హృదయపూర్వకంగా కృషి చేయాలని ఎ. ఐ. సి. సి. కోరుతున్నది.

పోలీసు బందోబస్తు

బెంగుళూరు, జూలై 23—బెంగుళూరులో అఖిలభారత కాంగ్రెసు సంఘం సభలు జరిగే సందర్భంలో ఎకరాల లాల్‌భాగ్ వనాలు, గాజు గృహం చుట్టూ పట్లనూ పోలీసు గస్తీ కట్టుదిట్టం చేశారు.

ఈ సమావేశాలు రేపు ప్రారంభమై రెండు రోజులపాటు జరుగుతాయి.

నేటినుండి వారంరోజులపాటు నగరంలో నిషేధాజ్ఞలు విధించారు.

గోవా సమస్యపై పార్లమెంటరీబోర్డు చర్చ

మైసూరు, మహారాష్ట్ర, గుజరాత్ ముఖ్యమంత్రులకు ఆహ్వానం

బెంగుళూరు, జూలై 23—గోవా భవిష్యత్ ప్రతిపత్తి సమస్యను చర్చించేందుకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు రేపు ఇక్కడ సమావేశం అవుతుంది.

ఈ సమావేశానికి మహారాష్ట్ర, మైసూరు, గుజరాత్ రాష్ట్రాల ముఖ్యమంత్రులను, గోవా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తంకలోడ్కర్‌నుఆహ్వానించారు. మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు ఉభయులూ నేడు ప్రధానిని, కాంగ్రెస్ అధ్యక్షుని కలసికొన్నారు.

—:o:—

కచ్ ఒప్పందం ప్రభుత్వ దౌత్యనీతికి విజయం

శ్రీ జయప్రకాశ్ వ్యాఖ్య

వారణాసి, జూలై 23—భారత్—పాకిస్తాన్ మధ్య జరిగిన కచ్ ఒప్పందం ప్రభుత్వ రాజనీతిజ్ఞతకు, ముఖ్యంగా ప్రధాని శ్రీ శాస్త్రికి విజయమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ అభివర్ణించారు.

శ్రీ నారాయన్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, ఒప్పందం చేసుకొనడంలో శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో పార్లమెంటుకు యిచ్చిన హామీలను నిలబెట్టడం మాత్రమేగాక ఆయన సరోగల నైతిక శక్తిని వెల్లడించారని పేర్కొన్నారు. గత కొద్ది నెలలుగా ధైర్యాన్ని కోల్పోయిన దేశప్రజలలో తిరిగి ధైర్యోత్సాహం కలిగించగలదని శ్రీ నారాయన్ వివరించారు.

ఆహార మండలాలను రద్దుచేసే ప్రసక్తిలేదు

కృష్ణమాచారి స్పష్టీకరణ

బెంగుళూరు, జూలై 23 :

ప్రస్తుతం వున్న ఆహార మండలాలను రద్దుచేసే అవకాశం లేనే లేదని, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి స్పష్టం చేశారు.

దేశంలో ఆర్థిక పరిస్థితిపై తాను తయారుచేసిన 10 పుటల నివేదికలో శ్రీ కృష్ణమాచారి యీ విషయం తెలియజేస్తూ ప్రస్తుతంవున్న ఆహారధాన్యాలలోటు, పెరుగుతున్న ధరల సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించలంటే ఆహారమండలాలు ఏర్పాటు అవసరమని వివరించారు. ఆర్థిక మంత్రి తయారుచేసిన యీ నివేదికను కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు పంచిపెట్టారు.

ఈ నివేదికలో బడ్జెటు విషయాలు, ఋణవిధానాలూ గూడ చర్చింపబడినవి. మనకు అందుబాటులోవున్న నిధుల గురించి ముందుగా అంచనాకట్టి, రాష్ట్రాలూ, కేంద్రం ఎంతెంత మొత్తంలో అదనపు నిధులు సమకూర్చగలవో తెల్సుకొని, అటుపిమ్మటనే నాల్గవ ప్రణాళికా స్వరూపంలో తుదినిర్ణయం చేయవలసి వుంటుంది.

ఆహారసమస్యపై సంక్షిప్తంగా చర్చ జరిపిన కార్యవర్గం యీ నివేదికలోని వివరాలను పరిశీలించలేదని తెలుస్తున్నది. సభ్యుల్లో సమావేశంలో హాజరయిన శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ, దేశపు ఆర్థికస్థితి స్పష్టంగా తెలియజేయటానికే, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తగినచర్యలు తీసుకొనేందుకు, నాల్గవప్రణాళికను సమర్థవంతంగా అమలుచేసే విషయం పరిశీలించేందుకు తాను యీ నివేదిక తయారుచేశానని అన్నారు.

అటుతరువాత తమ నివేదికను గురించి కేంద్ర ఆర్థికమంత్రి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, దేశపు ఆర్థికపరిస్థితి క్లిష్టంగా వున్నదికాని నిరాశజనకంగాపుటుకు లేదని అన్నారు. కొంతకాలంపాటు పొదుపును పాటించకతప్పదని ఆర్థికమంత్రి తెలియజేశారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, జూలై 23.

ప్రారంభం ధర	29.75
ముగింపు ధర	

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా వేములపల్లి గోపాల కృష్ణమూర్తిగారు భారత్ సైంటిఫిక్ కంపెనీమండి వెళ్లిపోయినందున ఈ కంపెనీతో ఏ విధమైన సంబంధములేదు. కాబట్టి ఈ కంపెనీ తరపున ఏ విధమైన అన్యాక్రాంతము జరిగినను మా కంపెనీకి బాధ్యతలేదు. ఇట్లు నిమ్మగడ్డ వెంకటరంగారావు, విజయవాడ—3.

ఎస్. కే. రెడ్డి గవర్నమెంట్ కాలేజి. గూడూరు

ప్రవేశములు

పీ.యు.సి. తరగతులకు విద్యార్థులు చేరుటకు ఇంకను అవకాశముగలదు. సైన్సులు, ఆర్ట్సు—రెంటియందుకూడా సీట్లుగలవు. స్వయముగా దరఖాస్తు చేయగోరడమైనది.

గూడూరు, 20—7—65 } టి.ఎన్. పాలస్, ప్రిన్సిపాల్.

దక్షిణ రైల్వే

నోటీసు

బిట్రగుంట రైల్వేస్టేషనులో పుస్తకముల స్టాల్సు నడుపుకొనుటకు అనుభవము గల వ్యక్తులనుండి మరియు పుస్తకములు విక్రయించు వస్తులనుండియు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పనికి రు. 200 వంతున సాంవత్సరిక లంప్‌సం లైసెన్సు కట్టవలెను.

దరఖాస్తులు నిర్ణీత ఫారములలో (మూర్చు కొన వీలులేదు) పంపవలెను. దరఖాస్తు ఫారం వెల రు. 2/—(రూపాయలు రెండు) (తిరిగి రాదు) చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పెర్క్యు లౌన్, మద్రాసు—3 వారికి చెల్లించి పొందిన అసిస్టెంట్ రసీదును దిగువ సంతకం చేసిన వారి ఆఫీసులో చూపించి పొందవచ్చును. దరఖాస్తు ఫారముతో ఇతర వివరములు పొందవచ్చును.

దరఖాస్తులు 18—8—65 తేదీవరకు అందుకొనబడును.

పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, 18—A, మౌంట్‌రోడ్, మద్రాసు—2. తేది 19—7—65.

ఆంధ్రక్రిస్టియన్ కాలేజి, గుంటూరు

మాథెమాటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ&జువాలజీలకు లెక్చరర్లు కావలయును. అర్హతలు: మొదటి లేక రెండవ తరగతి మాస్టర్స్ డిగ్రీ కలవారు లేక ఆనర్స్ డిగ్రీకలవారు. కెమిస్ట్రీ డెమాన్‌స్ట్రేటర్స్‌కూడ కావలయును. అర్హతలు: ఎం.ఎస్.సి. లేక బి.ఎస్.సి.(ఆనర్స్). యు. జి.సి. స్కేల్ ప్రకారము వేతనములు.

29—7—1965 తేదీకి మించకుండా ప్రిన్సిపాల్‌వారికి దరఖాస్తుచేయగా ఒక కాపీని రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరువారికి పంపవలెను. ఎన్నికకాబడిన అభ్యర్థులు స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

(సం) జె. పాలస్, ప్రిన్సిపాల్.

చిత్తూరు జిల్లా కలికిరి గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

ఈ దిగువ సదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు దిగువ సంతకము చేసిన వారిచే యీ పంచాయితీ ఆఫీసు నందు 6—8—65 తేది సాయంకాలము 4 గంటల తరువాత తీసుకొనబడి, అదేరోజున సాయంకాలము 4—30 గంటలకు టెండర్లు ఎదుట తెరువబడును. టెండరుతోబాటు సదరు పనుల కెదురుగా నోటు చేయబడిన ధరావతు మొత్తములను చెల్లించి రశీదు జతపరచవలెను. టెండరు కండీషనులకు లోబడినవారు మాత్రమే టెండర్లు వేయవలయును.

క్రమ సం.	పని వివరములు	ఎస్టిమేటు మొత్తం	ధరావతు మొత్తం
		రు.	రు.
1.	బ్రాహ్మణవీధి నుండి మెయిన్‌రోడ్డు పైవేనురోడ్డు వరకూ పైడుకాల్వలు కట్టుట.	1,500/—	75/—
2.	రైల్వేస్టేషనురోడ్డు నుండి బ్రాహ్మణవీధి కాల్వలను కలుపు పైడుకాల్వలు కట్టుట.	1,600/—	80/—
3.	బ్రాహ్మణవీధికి ఇరుప్రక్కల పైడుకాల్వలు కట్టుట.	2,000/—	100/—
4.	రైల్వేస్టేషనువీధిలో ఇరుప్రక్కల కాల్వలు కట్టుట.	2,000/—	100/—
5.	హరిజనవాడ వీధికి బండలు పరచుట.	1,730/—	87/—
6.	జంగమవీధికి బండలు పరచుట.	1,540/—	77/—
7.	సీ. హెచ్. రెడ్డప్ప వందుకు బండలువరచుటమరియు పైడు కాల్వలు కట్టుట.	850/—	43/—
8.	చింతమాకులపల్లె పబ్లిక్ బావికి రిపేర్లు చేయుట.	1,350/—	54/—
9.	కలకడ సోమలరోడ్డు నుండి కలికిరి రైల్వేగేటువరకూ మట్టి రోడ్డు వేయుట.	1,000/—	50/—

కలికిరి (గ్రామపంచాయితీ) తేది. 18—7—65 } (సం) టి. గంగాధరం, కార్య నిర్వాహకాధికారి.

V వ అసిస్టెంట్ సిటీ సివిల్ జడ్జి కోర్టు, మద్రాసు

O. S. No. 4167/1964

వాది: డి. మాసిలామణిచెట్టియార్.

ప్రతివాది: ఎస్. కాదర్ మొహిదీన్‌సాహెబ్, పెట్టిగుంట పోస్టు, రాజంపేట తాలూకా, కడపజిల్లా (ఎ.పి.)

వ్యాపార లావాదేవీలకు సంబంధించిన బాకీ రు. 1194—03లను, వడ్డీ, ఖర్చులతో రాబట్టుకొనుటకై దాఖలుచేయబడిన పై దావా ప్రతివాది పై కోర్టులో హాజరు నిమిత్తము 29—7—65 తేదీకి వాయిదా వేయబడియున్నదనియు, అట్లు వాయిదావాడు ఉదయం 11 గంటలకు స్వయంగా లేక వకీలు ద్వారా హాజరు కాకున్నయెడల దావా ఎక్‌పార్టీగా విచారింపబడునని యీ నోటీసుద్వారా ప్రతివాదికి తెలుపడమైనది.

డి సి. కృష్ణమూర్తి, వాదితరపుఅడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు—టెండరుగడువు పొడిగింపు

నోటీసు

స్పెసిఫికేషన్ నెం. 175/LS – 11/65.

లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు వద్ద "హెడ్‌రేస్ టనల్ తవ్వుట, సర్డిషర్ట్ మరియు లైనింగ్ పనులకు" సీలు వేసిన టెండర్లు అందుకొను గడువు తేదీని 18—8—1965 మధ్యాహ్నం 3—00 గం. లను 15-9-1965 మ: 3—00 గం.ల వరకు పొడిగించ బడినది. టెండర్లు 15-9-65మ.3-30గం.లకుతెరువబడును.

(సం) కె.వి. శ్రీనివాసరావు, చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, పీ.డబ్ల్యుడి.259, OPP జెల్లావిన్న, కైరతాబాద్, హైదరాబాద్—4. టెలిఫోన్: 34712 గ్రామ్స్: HYDRAULICS, Hyderabad.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జూలై 23: కె. జయప్రకాశ్‌రాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి, హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	75—85
2. పసుపు జొన్నలు	
3. పచ్చ జొన్నలు	66—68
4. పసుపు	85—120
5. కందులు	90—94
6. ఎర్రకందులు (చిన్నవి)	76—80
7. పెసలు	90—96
8. మినుములు	74—76
9. లంకలు	
10. శనగలు	120—123
11. ఉలవలు	62—64
12. బెల్లము	36—50
13. మిర్చి	160 - 210
14. చింతపండు	150- 220
15. ఉల్లిగడ్డ	17—22.50
16. గోధుమలు	118—120
17. ఎర్ర గోధుమలు	90—95
18. మక్క గోధుమలు	105 - 118
19. కుసుమలు	76—83
20. నువ్వులు	140—180
21. ఇలాతి పలుకు చిన్నది.	116—126
22. ఇలాతిపలుకు పెద్దది	155—156
23. ఆముదాలు	85—88
24. ప్రత్తి గింజలు	52—54
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	125- 129
27. చిన్న కంది పప్పు	114 - 115
28. మినపప్పు	95—99
29. పెసరపప్పు	125—128
30. శనగపప్పు	135—137
31. నిరిశనగపప్పు	120—123
32. లంకపప్పు	
33. ధనియాలు	185—195
34. ఎలకాయ	102—105

వెండి మార్కెట్

హైదరాబాద్, జూలై 23: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 290—00
2. వెండి 10 గ్రాములు రు. 3.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూలై 23

వెండి కిలోగ్రాం	రు. 299—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—05

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడీ	రు. 275—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు ఫుపీరియర్ కోడై పటాణి	రు. 110—00

ఆముదం

100 కిలోగ్రాములు తిరువణ్ణామలై	రు. 220—00

కొబ్బరినూనె

క్రీలన్ ఎం. ఎస్.	రు. 78—50
ఆలోన్	రు. 77—50
రాజా	రు. 77—50

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 36—25

విప్లవయోధుడు శ్రీ బటుకేశ్వరదత్ అంతిమయాత్ర. శ్రీ దత్ ఈ నెల 20 వ తేదీన ఢిల్లీలో ఆల్ ఇండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో అస్తమించారు. దుఃఖార్త అతని సతీమణి.

క్రీడారంగం:

ఇంగ్లండ్, ద. ఆఫ్రికాల మధ్య క్రికెట్ టెస్టు ప్రారంభం

మొదటిరోజున దక్షిణాఫ్రికాకు ఎనిమిది వికెట్లకు 227 పరుగులు

లండన్, జూలై 23:

దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్టుల మధ్య కొత్త క్రికెట్ టెస్టు నిన్న ఇక్కడ ప్రారంభమైనది. నిన్న ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 227 పరుగులను తీసింది.

ఇంగ్లండ్ ఇటీవలనే న్యూజిలాండ్‌తో మూడు టెస్టులను ఆడింది. తిరిగి ఇప్పుడు ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్టుల మధ్య మూడు మ్యాచ్‌లు జరుగుతాయి.

దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌ల మధ్య ఇంతవరకు జరిగిన మ్యాచ్‌లలో నిన్న ప్రారంభమైనది నూరవది.

నిన్నటి ఆటలో ఇంగ్లండ్ జట్టు ఫీల్డింగ్‌లో మంచి ప్రతిభను చూపింది. అలాగే దక్షిణాఫ్రికా ఆటగాండ్రు కూడా బ్యాటింగ్‌లో తమకు గల నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కాని వారు చాలా త్వరగా వికెట్లను కోల్పోయారు. గ్రేమ్ పోలాక్ ఒక్కడే నిన్న దక్షిణాఫ్రికా జట్టుకు 56 పరుగులను పాధించాడు.

స్కోరు వివరాలు: దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్: ఇ. జె. బార్లో—1, హెచ్. ఆర్. లాన్స్—28, డి. లిండ్సే—40, ఆర్. జి. పోలాక్—56, కె. సి. బ్లాండ్—37, ఎ. బాచర్—4, పి. వాన్‌డెర్ మెర్వే—17, ఆర్. డంబ్రిల్—3, జె. టి. బాథెన్—27, (నాట్‌అవుట్), పీ. ఎం. పోలాక్ (నాట్‌అవుట్)—2, అదనపు పరుగులు—10, మొత్తం—227.

అయిదుగురు బ్రిటిష్ ఎం. పి. ల నిరసన

దక్షిణాఫ్రికా జట్టులో రంగు జాతి వారిని చేర్చుకోనందుకు బ్రిటిష్ పార్లమెంటులోని అయిదుగురు సభ్యులు నిన్న నిరసన తెలియ జేశారు.

అయిదుగురు సభ్యులు మెర్లిబోన్ క్రికెట్ క్లబ్ (ఎం. సి. సి.) కార్యదర్శి బిల్లీ గ్రిఫిత్స్‌కు ఒక లేఖను వ్రాస్తూ రంగు జాతివారికి స్థానం యివ్వనంత కాలం దక్షిణాఫ్రికా జట్టును ఇంగ్లండుకు ఆహ్వానించరాదని విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్‌లో అంతర్ మండల అథెలిటిక్ పోటీలు

లక్నో, జూలై 23: అంతర్ మండల అథెలిటిక్ పోటీలను డిసెంబర్ 25, 26 తేదీలలో లక్నోలో నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 250 మంది క్రీడాకారులు (స్త్రీలు, పురుషులు) వీటిలో పాల్గొన గలరని భావిస్తున్నాము.

ఇందుకుగాను ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సీ. బి. గుప్తా అధ్యక్షతన ఒక నిర్వాహక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఉత్తరప్రదేశ్ అథెలిటిక్ సంఘం కార్యదర్శి శ్రీ భట్: నాఫెన్ ప్రతినిధితో మాట్లాడుతూ భారత—రష్యా అథెలిటిక్ టెస్టుల నిర్వహణకు అలహాబాద్‌ను సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు.

మద్రాసు ఫుట్‌బాల్ పోటీలు: సెంట్రల్ రైల్వే జట్టు గెలుపు

మద్రాసు, జూలై 23: మద్రాసు ఫుట్‌బాల్ సంఘం షీల్డ్ కోసం ఇక్కడ జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీలలో సెంట్రల్ రైల్వే, బొంబాయి జట్టు విన్న మద్రాసు పోర్టుట్రస్టు జట్టును 3—0 గోలుతో తేలికగా వోడించింది.

సెంట్రల్ రైల్వే పక్షాన కనకిదాస్ రెండు గోలులను, యోగ్యనాథన్ ఒక గోలును చేశారు.

ఢిల్లీలో రాజేంద్రప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలు

న్యూఢిల్లీ, జూలై 22: భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్మారకార్థం క్రికెట్ పోటీలను సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఇక్కడ నిర్వహించడానికి ప్రధాని హౌస్ క్రికెట్ క్లబ్ సంకల్పించింది.

శ్రీ బటుకేశ్వరదత్ అంత్యక్రియలు

శ్రీమతి దత్‌కు 26 వేల బహూకరణ

ఫిరోజ్‌పూర్, జూలై 23: సుప్రసిద్ధ విప్లవ వీరుడు శ్రీ బటుకేశ్వరదత్ భౌతిక కాయాన్ని, హుస్సేనివాలావద్ద సట్లెజ్ నదీ తీరాన భగత్‌సింగ్ సమాధి సమీపంగా దహనం చేశారు. రాజలాంఛనాలతో ఈ దహన సంస్కారం జరిగింది.

శ్రీ బటుకేశ్వరదత్ సోదరుడు శ్రీ విశ్వేశ్వరదత్ దహన కార్యక్రమం నిర్వహించారు. భగవత్‌సింగ్ సోదరి బీబీ అమర్‌కౌర్, ఆమె వృద్ధమాత శ్రీమతి విద్యావతి దహన సంస్కారానికి హాజరైనారు.

ఫిరోజ్‌పూర్ ప్రాంతములో ప్రజల తరపున శ్రీమతి దత్‌కు, ఫిరోజ్‌పూర్ కమిషనర్ 26 వేల రూపాయల పర్సు బహూకరించారు.

సభలు-సమావేశాలు

గుంటూరు జైహింద్ క్లబ్‌ఆధ్వర్యాన 25వ తేది ఉదయం 9 గంటలకు క్లబ్ ఆవరణంలో ప్రజారోగ్యశాఖ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు డా. ఎన్. దేశయ్యచౌదరి ప్రజారోగ్య కార్యక్రమాలు—ప్రజల బాధ్యతలు అనే అంశంపై ప్రసంగిస్తారు.

* * *

దక్షిణ రైల్వే కార్మిక సంఘ విజయవాడ డివిజన్ బ్రాంచి ప్రారంభోత్సవం ఇక్కడ గాంధినగరం ఎస్.కె.పీ.వీ.వీ. హిందూ హైస్కూలు ఆవరణలో 25వ తేది ఉదయం 10 గంటలకు జరుగుతుంది. శ్రీ వి.ఎల్.ఎన్. వెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తారు. భారతీయమజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తోపంత్‌ఠేంగ్డీ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆ రోజు సాయంకాలం 5.30 గంటలకు అక్కడే బహిరంగసభకూడ జరుగుతుంది.

* * *

కాకినాడ హోమియోపతి సంఘ తత వార్షికోత్సవం ఆంధ్రబహ్మాపాసన మందిరంలో 25వ కలెక్టరు శ్రీ అనదుల్లా అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ దంటు భాస్కరరావు ప్రారంభోపన్యాసం చేస్తారు.

* * *

ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈ 25వ తేదీరాత్రి 8 గంటలకు చీరాలలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటించారు.

* * *

గుంటూరు హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యాన ఈ 25వ తేదీ సాయంత్రం 5—30 గంటలకు శ్రీ చన్నా వరుల లక్ష్మీ నరసింహ మూర్తికి సన్మానం జరుగుతుంది. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారు.

* * *

భారతీయ జనసంఘ కృష్ణాజిల్లా విభాగం కార్యవర్గ సమావేశం ఈ 25వ తేదీ ఉదయం విజయవాడలో జరుగుతుంది.

* * *

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈ 31వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడలోని ఆంధ్రరత్న భవనంలో జరుగుతుంది. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బండి తిరుపతయ్య అధ్యక్షత వహిస్తారు.

* * *

కైకలూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘం అత్యవసర మహాసభ ఆగస్టు 1వ తేదీ మధ్యాహ్నం 1—30 గంటలకు కైకలూరులో జరుగుతుంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఇంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం; జూలై 25

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 అమరవాణి 7.45 క్లారినెట్ 8.15 లలిత సంగీతం 9.00 బచ్చోంకేలియే 10.00 కిశోరీ అమోంకర్.

మ. 12.30 చిత్రజగత్ 1.00 రంగవల్లి 2.00 ప్రాదేశిక సంగీత్ 2.20 బాలవినోదం 3.00 డా. చక్రవర్తి (చిత్రం)

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 7.15 బి వరె 7.30 నగరవాణి 8.15 బి వరె 8.45 రాష్ట్ర వికాస వేదిక 9.40 శ్రోతల ఉత్తరాలకు 9.45 నాటిక (ఉర్దూ) 10.15 ఖయాల్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

కడప (265.5 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు.

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 8.30 బుర్డిలక్ష్మి నాయుడు.

మ. 12.30 ఎ వరె 2.10 వయొలిన్ 2.20 ఎ వరె.

సా. 6.00 ఎ వరె 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 వాద్యగోష్ఠి 8.00 ఎ వరె 8.15 చిత్ర సీమ 8.45 ఎ వరె 9.30 డి. కె. పట్టమ్మాళ్ 10.30 ఎ వరె 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 సుబద్ధ సంగీత్ 8.15 ప్రాంజలి 8.30 పాలెల్లి.

మ. 12.30 డి. కనకదుర్గ 1.00 రంగవల్లి 3.00 డా. చక్రవర్తి (చిత్రం)

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 చిత్రతరంగిణి 7.45 వీణ 8.30 ఢిల్లీనుండి రిలే 8.4ర రాష్ట్ర వికాస వేదిక 9.30 లయవిన్యాసం 9.4ర లలిత సంగీతం 10.00 డి. కనకదుర్గ 10.3ర ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

(416.7 మీ)

ఉ. 6.4ర మంగళగానం 6.0ర అరుణ్ వాత్క 7.15 త. వా. 7.30 చిత్రగానం 8.00 మధురగీతం 8.15 ఎమ్. కల్పకం

మ. 12.30 కీర్తనమాల 1.00 హిందూస్థానీ సంగీతం 1.30 గానమంజరి 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.10 మెల్లిశ్రీ 2.25 ఎస్. కమల 3.00 బి వరె.

సా. 5.30 ఎస్. కమల 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.20 గ్రామస్థులకు 7.15 త. వా. 7.30 పి. ఎల్. సరస్వతీరాయ్ 8.00 వీణ 9.00 వీణ 9.30 రామాయణం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్—బి

(211.3 మీ)

ఉ. 6.45 ఎ వరె 7.15 సంగీతమంజరి 8.15 ఎ వరె

మ. 10.45 ఆటవిడుపు 11.30 కళారంగం 12.00 హామోనియం 12.30 సూర్యకాంతి 1.00 వాద్యగోష్ఠి 1.40 గీతమంజరి 2.00 మధుర గీతం 2.10 పిల్లలకు.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు (...) 6.35 కంజీవరం ఎస్. రాజరత్నం 6.5 క్లారినెట్ 7.30 చర్చ 8.00 ఎ వరె 8.00 పి. ఎల్. సరస్వతీరాయ్ 9.30 పాశ్చాత్య సంగీతం 10.35 ప్రసార సమాప్తి.

సేవ్యులవాడ రాజరాజేశ్వరాలయం

హైదరాబాదు, జూలై 23: కరీంనగరం జిల్లా వేములవాడలోని రాజరాజేశ్వరాలయం వద్ద 10 గదులతో ఒక ధర్మసత్రాన్ని కల్యాణ మంటపాన్ని నిర్మించదానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించిందని ధర్మకర్తల బోర్డు సభ్యుడు శ్రీ కె. ఎస్. నారాయణ (ఎం. ఎల్. ఎ) ఇవాళ వెల్లడించారు. ఈ రెండింటి నిర్మాణానికై రు 1 లక్ష అవుతుందని అంచనా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (కుడికాలువ)

టెండరు నోటీసు నెం. 7/65—66 రు.

ఈ క్రింద సదహరించిన పనికి లంప్‌సం కాంట్రాక్టు ఫారములో సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, లింగంగుంట్ల, వరవరావుపేట (పోస్టు) గుంటూరుజిల్లా) వారిచే వారి ఆఫీసువందు 31—8—65 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడి అదేరోజున సాయంకాలము గం. 4—30 ని. లకు తెరువబడును.

పని పేరు: నాగార్జున సాగర్ కుడి కాల్వ మైల్. 75—6—150 వద్ద చప్పిడి వాగుకు అడ్డముగా అక్విడక్టు కట్టుట.

ధరావత్తు సొమ్ము: రు. 32,500/—

పనిపూర్తిచేయు కాలం: 18 మాసములు

టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 51/—

టెండరు షెడ్యూలుకు అప్లికేషను తీసుకొనుటకు ఆఖరు తేది 16—8—65 టెండరు షెడ్యూలు 20—8—65 తేదీ తరువాతనుండి, సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయము నుండి దొరుకును.

పై సదహరించబడినప్రకారము, టెండరు షెడ్యూలు ఖరీదు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లోగాని నాగార్జునసాగర్ ప్రాజెక్టు పే అండ్ ఎకౌంట్స్ ఆఫీసరు, లింగంగుంట్ల వారి పేర డిమాండు డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలెను. సదరు డిమాండు డ్రాఫ్ట్‌ను అప్లికేషన్‌తో జతపరచి సూపరింటెండింగ్ ఇంజనీర్‌గారి పర్సనల్ అసిస్టెంటుగారికి పంపుకొనవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

షరా: నాగార్జునసాగర్ కాల్వల చీఫ్ ఇంజనీర్ గారివద్ద రు. 50,000/— స్టాండింగు డిపాజిట్టు చెల్లించిన కంట్రాక్టర్లు, పైనదహరించిన ధరావత్తు మొత్తములోని 2/5వంతుమాత్రమే చెల్లించవలెను.

(సం) ఎ.వి. రాఘవరాజు, సూపరింటెండింగు ఇంజనీర్, నాగార్జునసాగర్ కెనాల్స్‌సర్కిల్, లింగంగుంట్ల.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్

ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రికల్ సబార్డినేట్ సర్వీస్‌వందు ఈ క్రింద వివరించిన ఏమెర్జెన్సీ ఉద్యోగములలో నియమింపబడుటకై తగిన అభ్యర్థుల నుండి వారి స్వదస్తూరీలో దరఖాస్తులు 15 ఆగస్టు 1965 తేది సా. 5 గంటలకు మించకుండా యీ క్రింది సంతకముదారునకు చేరునట్లు పంపగోరడమైనది.

వ. నెం.	ఉద్యోగము పేరు	స్కేలు	ఖాళీల సంఖ్య.
1.	జూనియర్ యింజనీర్లు (సివిల్)	రు. 250—15—400 మరియు మామూలు అలవెన్సులు	50 (యూఆర్)
2.	సూపర్‌వైజర్లు (సివిల్)	రు. 180—10—280—15—400 మరియు మామూలు అలవెన్సులు	50 (యూఆర్)

అర్హతలు: ఒక్కొక్క ఉద్యోగమునకు యెదురుగా తెలుపబడిన యీ క్రింది అర్హతలు పొందియుండవలెను.

1. జూనియర్ ఇంజనీర్లు (సివిల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఏ యూనివర్సిటీ నుండి గాని పొందిన సివిల్ యింజనీరింగ్ డిగ్రీ లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన యితర యే రాష్ట్రముల నుండి గాని పొందిన సివిల్ యింజనీరింగ్ డిగ్రీ లేక పై ప్రభుత్వముచే పై డిగ్రీకి సమానముగా గుర్తింపబడిన మరే యితర అర్హతలుగాని పొందియుండవలెను.

2. సూపర్‌వైజర్లు (సివిల్): ఆంధ్రప్రదేశ్ పందలి యూనివర్సిటీలలో దేని నుండి యైనను పొందిన సివిల్ లేక మెకానికల్ యింజనీరింగు డిగ్రీ లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే పై డిగ్రీకి సమానముగా గుర్తింపబడిన మరే యితర అర్హతలుగాని లేక—

(బి) ఆంధ్రప్రదేశ్, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (టెలువింగ్ వారిచే యివ్వబడిన సివిల్ యింజనీరింగ్ డిప్లమా లేక పదరు ప్రభుత్వము వారిచే పై డిగ్రీకి సమానముగా గుర్తింపబడిన మరేయితర అర్హతలుగాని కలిగియుండవలెను.

వయస్సు: పై రెండు ఉద్యోగములకు దరఖాస్తు చేయు అభ్యర్థులు 1—8—65తే నాటికి 28 యేండ్ల వయసునకు మించి యుండరాదు. షెడ్యూల్డు కులము లేక షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు, 1—8—65 తేదీనాటికి గరిష్ట వయోపరిమితి 33 యేండ్లు.

దరఖాస్తులను, చీఫ్ ఇంజనీరు, ఎలెక్ట్రిసిటీ, (ప్రాజెక్టు) & బోర్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్ వారికి యీ క్రింది వివరములతో పంపవలెను.

(1) అభ్యర్థి పేరు, ప్రస్తుతపు పూర్తి అడ్రసు.

(2) అభ్యర్థి షెడ్యూలు కులములకు లేక షెడ్యూల్డు తెగలకుచెందినవారా, లేదా షెడ్యూలు కులములకు లేక షెడ్యూల్డు తెగలకు అభ్యర్థి చెందియున్న యెడల, పదరు అభ్యర్థి ఆ వర్గమునకు (షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగలకు) చెందినట్లు, తహసీలుదారుకంటే తక్కువ హోదాలో లేని రెవిన్యూ ఆఫీసరుద్వారా సర్టిఫికేటు పొంది దాఖలు పర్చవలెను.

(4) విద్యార్హతల వివరములు.

సామాన్య విద్య మరియు సాంకేతిక విద్య.

(సర్టిఫైడ్ కాపీలు పంపుకొనవలెను)

షరా:—అభ్యర్థి తెలంగాణా ప్రాంతీయుడైనట్లు తెలుపుకొనేయెడల, ఆ విధముగా సర్టిఫికేటుతీసి పంపుకొనవలెను.

చీఫ్ యింజనీరు, ఎలెక్ట్రిసిటీ (ప్రాజెక్టులు & బోర్డు).

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

తిరుమల హిల్స్‌యందు మూడు వేర్వేరు స్థలములలో ఒక సీదాకాలము కాంటీనులు నడుపుటకు అనుభవముగల హోటల్ యజమానులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ వ్యాపారములో వారి అనుభవమును గురించిన పూర్తి వివరములు మరియు క్యాష్ డిపాజిట్ రు. 2000/—(రెండువేల రూపాయలు మాత్రము) దరఖాస్తునకు జతచేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి. దేవస్థానములు, తిరుపతివారికి 30—7—65 తేదీకి ముందుగా చేరునట్లు పంపవలెను. బోర్డువారిచే నిర్ణయించబడిన అద్దె చెల్లించివిమానాదుట టి.టి. దేవస్థానము వారిచే పనితి ఏర్పాట్లు చూపబడును. బోర్డువారి అంగీకారము పొందుటకు భోజనము మరియు ఫలహారము మొదలగువాటి రేట్లను తెలుపవలెను.

తిరుపతి, 18—7—65 } బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్.

ప్రకటన

యింధువలన తెలియవర్చుడమేమనగా కావలిలో భారత మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రైవయిటర్సు:— పి. కోటారెడ్డి బి. తిరుపతిరెడ్డి CO., లో (1

మూడేండ్ల ఇంజనీరింగ్ డిప్లొమా పరీక్షా ఫలితాలు

హైదరాబాద్ జూలై, 23:

1965 ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాంకేపల్లి విద్యా సంస్థవారు సర్వహించిన మెకానికల్, ఎలెక్ట్రికల్, సివిల్, మైనింగ్, టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మూడేళ్ల డిప్లొమా పరీక్షలలో, మెకానికల్ ఇంజనీరింగ్ రెండేళ్ళ కోర్సు పరీక్షలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

మెకానికల్ ఇంజనీరింగ్ (డిప్లొమా)

ఫస్ట్‌క్లాస్ : ప్రతిభనుబట్టి అభ్యర్థుల పేర్లు ఇవ్వబడ్డాయి.

1. ఎస్. వి. సత్యనారాయణ నెం. 735 గవర్నమెంట్ పాలిటెక్నిక్, విజయవాడ.
2. టి. గోపాలకృష్ణమూర్తి నెం. 455 గవర్నమెంట్ పాలిటెక్నిక్, నంద్యాల.
3. వి. టి. రామారావు, నెం. 695, గవర్నమెంట్ పాలిటెక్నిక్, విజయవాడ.

రోల్‌నంబర్స్: 3 4 5 9 16 17 25 31 నుంచి 35 37 38 43 48 60 66 131 32 33 34 36 38 39 40 44 45 50 63 99 201 06 07 08 11 16 48 49 నుంచి 53 56 61 62 64 65 66 71 312 14 15 16 18 21 23 నుంచి 28 30 31 32 34 49 50 53 58 61 62 65 68 71 73 78 97 405 09 11 54 56 57 59 61 62 69 70 71 74 76 77 79 82 84 85 86 97 503 04 05 14 15 18 19 25 32 34 51 53 75 623 24 27 32 37 39 40 44 46 49 54 57 58 59 60 63 64 67 72 74 77 78 79 89 91 92 93 94 96 98 702 03 04 06 07 08 10 11 14 17 18 19 20 22 23 27 31 32 38 41 60 61 62 66 67 నుంచి 85 88 నుంచి 92 812 13 24 26 43 57 60 65 66 67 68 71 76 87 90 902 11 14 17 20 22 23 24 25 32 40 53 54 55 57 62 65 67 68 69 70 71 75 77 80 88 89 91

సెకండ్‌క్లాస్ : 1 2 6 7 11 12 13 15 20 21 22 24 28 30 42 44 45 50 52 54 55 79 80 83 108 10 11 12 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 37 42 43 48 49 54 64 76 77 80 87 88 89 90 91 92 93 95 97 202 03 05 09 10 13 14 18 25 28 29 33 45 46 55 67 72 74 76 78 80 92 300 01 02 03 04 05 08 09 10 11 19 22 29 33 35 36 42 47 48 59 63 87 88 89 401 02 04 13 14 18 20 23 24 27 28 31 35 40 నుంచి 50 67 68 90 91 94 95 96 99 500 03 09 16 21 22 29 30 39 40 49 52 56 62 67 70 82 83 84 85 88 89 90 95 607 08 09 10 11 13 14 15 16 17 19 28 29 35 48 51 52 53 56 73 86 90 701 16 30 33 34 36 37 49 50 52 53 54 55 56 57 59 802 03 04 05 06 08 14 22 25 28 29 31 32 34 40 46 51 52 53 55 61 72 73 79 82 88 89 94 98 912 15 18 21 27 28 29 30 37 43 45 46 61 63 64 66 78 81 84 86 99 1000 01 02 04 2903 04

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

ఫస్ట్‌క్లాస్ : ప్రతిభనుబట్టి అభ్యర్థుల పేర్లు ఇవ్వబడ్డాయి.

(1) ఎస్. రామస్వామి, నెం. 1294, గవర్నమెంట్ పాలిటెక్నిక్, మహబూబ్‌నగర్, వి. భానుమూర్తి నెంబర్ 1610, గవర్నమెంట్ పాలిటెక్నిక్, విజయవాడ.

(2) జబీర్ లహమ్మద్, నెం. 1187, గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్.

(3) కె. మాణిక్యారావు, నెం. 1623, గవర్నమెంట్ పాలిటెక్నిక్, విజయవాడ.

1003 03 07 12 14 16 19 25 30 31 39 1128 29 30 33 35 36 38 47 54 55 88 89 90 92 నుంచి 96 98 1216 17 36 43 44 47 49 56 95 1301 03 05 నుంచి 09 11 12 15 45 51 53 64 65 67 68 82 83 85 89 1401 19 23 25 28 29 30 33 43 45 46 61 70 73 74 76 79 80 82 84 93 95 96 99 1502 04 07 14 16 18 26 63 73 79 82 85 86 94 96 99 1607 11 12 18 19 20 22 25 26 27 28 33 35 36 37 38 39 40 41 45 46 47 48 49 51 52 54 64 77 78 79 81 82 83 84 85 87 88 89 90 91 93 94 96 97 98 1723 30 42 43 48 75 81 99 1811 14 19 22 32 33 34 35 36 37 40 46 48 52 58 60 61 79

సెకండ్‌క్లాస్ : 1011 18 26 33 35 40 41 42 47 48 55 58 59 84 85 1113 14 15 16 17 18 19 20 22 24 30 37 40 44 45 67 77 78 79 80 81 82 83 84 86 91 97 99 1200 01 02 నుంచి 06 13 15 20 33 35 38 39 41 42 45 46 48 52 53 57 59 60 61 72 84 85 86 87 88 89 90 91 93 96 99 1302 04 10 13 14 16 18 20 21 22 25 27 28 29 30 31 34 35 38 39 40 44 46 నుంచి 54 56 నుంచి 1403 04 09 14 15 16 18 20 21 24 25 36 37 38 39 40 41 49 52 53 54 57 59 62 64 65 66 67 68 69 72 88 89 94 1509 21 33 55 56 57 58 60 61 62 66 69 70 77 78 80 87 91 1604 05 08 14 16 31 32 34 63 71 72 73 74 76 86 1709 10 11 12 13 15 16 20 21 33 49 57 60 62 64 65 66 67 68 69 70 79 82 83 84 85 86 87 88 1803 06 08 09 10 12 16 17 20 21 26 27 28 31 44 45 49 50 51 54 57 59 63 67 69 71 73 80 81 84 87 92 94 95 96 97 2905

సివిల్ ఇంజనీరింగ్

ఫస్ట్‌క్లాస్ : 1. కె. శ్రీనివాస్ నెం. 1974, జవహర్‌లాల్‌నెహ్రూ పాలిటెక్నిక్, హైదరాబాద్.

2. జి. మోహనరావు, నెం. 1967, జవహర్‌లాల్‌నెహ్రూ పాలిటెక్నిక్, హైదరాబాద్.

3. పి. రఘురామయ్య, నెం. 2471, గవర్నమెంట్ పాలిటెక్నిక్, నెల్లూరు.

1899 1910 24 34 65 66 68 69 73 75 76 77 78 80 81 83 84 85 87 88 92 93 94 97 2007 08 09 10 11 12 13 16 18 19 31 39 51 54 56 58 59 64 73 74 76 77 80 81 82 87 92 94 97 98 2102 08 09 10 15 17 28 46 57 63 64 65 67 70 73 74 76 78 81 86 90 91 96 2202 03 07 08 11 14 17 23 28 36 44 66 72 82 2306 08 13 14 16 17 24 25 27 29 30 35 38 41 43 60 61 62 63 64 65 69 70 71 72 74 76 77 80 86 87 92 96 98 2400 03 11 12 13 14 15 16 17 18 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 37 38 41 42 43 44 45 46 47 48 51 55 61 66 67 68 73 74 76 77 79 81 82 88 89 92 94 2509 11 14 18 23 41 46 55 59 60 68 70 71 72 74 76 80 81 83 84 85 86 87 88 89 91 93 95 96 97 99 2600 01 04 08 09 10 నుంచి 13 15 18 19 22 23 25 30 31 32 34 44 46 64 70 76 81 83 85

సెకండ్‌క్లాస్ : 1902 03 04 06 07 08 09 14 15 23 26 28 40 42 55 60 61 62 64 70 79 89 95 96 2005 06 15 17 22 30 33 34 36 39 42 49 50 53 57 61 63 70 78 79 84 91 93 96 99 2100 04 05 06 08 11 12 16 18 19 23 24 25 30 36 39 40 42 45 49 50 54 61 66 72 77 78 82 83 84 87 88 93 94 95 99 2200 04 05 12 16 18 19 20 21 24 27 29 30 31 32 33 34 37 41 45 49 54 56 57 59 60 62 63 64 69 70 71 73 74 75 83 84 87 90 94 98 2300 01 02 04 05 07 09 12 15 18 19 21 22 23 26 32 34 36 39 40 44 45 47 48 49 54 55 57 59 66 67 68 73 75 78 79 81 83 84 88 89 90 93 95 97 2401 08 09 10 19 35 40 49 50 53 56 57 62 63 64 72 75 86 87 96 97 99 2500 01 02 03 05 07 08 10 15 20 26 28 29 32 34 నుంచి 37 44 45 48 52 53 56 57 63 67 69 75 79 82 92 94 98 2602 05 06 08 14 16 17 21 26 27 29 33 38 39 41 42 58 59 60 61 65 66 67 69 71 75 77 78 79 80 84 91 93 2706 28 29 40 41 45 46 49

టెలి—కమ్యూనికేషన్

ఫస్ట్‌క్లాస్ : 2841 46 50 51

సెకండ్‌క్లాస్ : 2843 45 48 49 52 53 55 56 58 59 61 69 73 79

మైనింగ్ ఇంజనీరింగ్

ఫస్ట్‌క్లాస్ : 1 25 46

సెకండ్‌క్లాస్ : 2 4 6 8 9 10 12 17 18 19 20 21 22 23 29 32 39 41 42 44 49 50 56 57 58 59 60

మెకానికల్ ఇంజనీరింగ్

రెండవ సంవత్సరం

ఫస్ట్‌క్లాస్ : 3 4

సెకండ్‌క్లాస్ : 1 2 7 11 12 16 18 20 21 22

ఫార్మసీ—మొదటి సంవత్సరం

1 నుంచి 7 9 13 15 17 నుంచి 21 24 26 27 28 30 31 34 35 38 39 40 44 46 నుంచి 54 56 నుంచి 69 72

కేటరింగ్ ఫుడ్ టెక్నాలజీ ఫైనల్

ఫస్ట్‌క్లాస్ మెరిట్ ప్రకారం : 5 10 11

సెకండ్‌క్లాస్ : 1 2 3 4 6 7 8 9

ఫార్మసీ—ఫైనల్

1 3 4 6 7 8 9 10 11 12 13 14 15 16 17 19 20 21 23 24 25 26 27 29 30 33 34 36 39 40

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థులు జనరల్ ఆర్గానిక్స్ కెమిస్ట్రీలోనూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో తప్పారు. : 18 22

ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో తప్పారు. : 18 22

ఆర్గానిక్ కెమిస్ట్రీ (డ్రగ్స్ అనలిసిస్ అసిస్టెంట్‌షిప్)

7 12 15 17 23 24 26 27 28 31 35 37 40 46 47 48 50 51 54 55

జంటనగరాల్లో కిరోసిన్ అమ్మకం

55 దుకాణాలు ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 23: హైదరాబాదు, సికిందరాబాద్ నగరాలు, కంటోన్మెంట్ ఏరియాకు చెందిన వివిధ దుకాణాలకు మాత్రం కిరసనాయిలు అమ్మేందుకు 35 మంది చిల్లర వ్యాపారస్తులకు హైదరాబాద్ కలెక్టర్ శ్రీ వానుదేవరావు నిర్ణయించారు. ఈ వ్యాపారంలో చలామణిలో ప్రస్తుతం యీ వ్యాపారంలో ఉన్నవారే.

ఈ దుకాణాలలో ఒకరుకాక ఒక వ్యక్తికి ఒక లీటర్ మించి యివ్వరు. ఇక్కడ మంచి కిరసనాయిలు అమ్ముతారు. కిరసనాయిలు కొనుగోలుకు ప్రత్యేకకార్డులు ఏమీ అక్కర లేదు.

కార్మికులుండే ప్రాంతాలలో అయినంగా ఒక్కొక్క దుకాణాన్ని నెలకొల్పినట్లు ప్రభుత్వం నేడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

కిరసనాయిలు అధికంగా వాడే పారిశ్రామిక సంస్థలు, ఆసుపత్రులు, రక్షణశాఖకు సంబంధించిన సంస్థలు మున్నగునవి కలెక్టర్ ఉత్తర్వులపై కంపెనీల ఏజంట్లు, లేదా వ్యాపారులనుంచి కిరసనాయిలుపొందే ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ అనుమతి లేకుండా ఎవరూ నాలుగుడబ్బాలకన్నా హెచ్చుగా నిల్వచేయరాదనీ, 24 జూలైనాటికి దీనిని మించిన నిల్వలకు కలెక్టర్ అనుమతిపొందాలనీ కూడా పేర్కొన్నారు.

నిర్ణీత వ్యాపారస్తులవద్ద ఎర్రకిరసనాయిలును ప్రజలు నిరాకరించి, ఆ విషయాన్ని వెంటనే రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

ఈ ఏర్పాట్లతో కిరసనాయిల్ సమస్య తీరగలదనే ప్రభుత్వం భావిస్తోంది.

—:o:—

శ్రీ సుందరయ్యకు తీవ్ర అస్వస్థత

ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 23—ముషీరాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో వున్న భారత అతివాదకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. సుందరయ్యను అత్యవసర చికిత్సార్థం నేటి ఉదయం ఇక్కడ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

శ్రీ సుందరయ్యను జైలులో రక్తం వాంతులు అయినట్లు తెలుస్తున్నది. ఆయనకు లోగడ కడుపులో పుండువల్ల ఈ వాంతులు అయినాయి. ఆయన ఆ పుండుకు లోగడ రెండుసార్లు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయనను వైద్య పర్యవేక్షణ కింద వుంచారు.

శ్రీ సుందరయ్య ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా లేదని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. రాజశేఖరరెడ్డి, శ్రీ సుందరయ్యను తక్షణమే నిర్బంధం నుంచి విడుదల చేయవలసిందని లర్డిస్తూ ఒక ప్రకటన చేశారు.

—:o:—

రాజం భీమవరంతగాదా

రెండు తుపాకులు, ఒక రైఫిల్ స్వాధీనం : ఇద్దరి అరెస్టు

విశాఖపట్టణం జూలై 23:

రాజం భీమవరంలో, మొన్న సంగళవారం నాడు జరిగిన తగాదాలో ఉపయోగించబడ్డ చెప్పబడుతున్న రెండు తుపాకులను, ఒక రైఫిల్ పోలీసులు నేడు స్వాధీనం చేసుకున్నారు. మరొక ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. పోలీసులు గాలిస్తున్న మరొక ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. మొత్తం ఇంతవరకు ఆరుగురిని అరెస్టుచేశారు. (స్వ.వి.)

రూపాయలలో చెల్లింపు పద్ధతిన 12 జలాంతర్గాముల అమ్మకానికి రష్యా సిద్ధం

న్యూఢిల్లీ, జూలై 23

రూపాయలలో చెల్లించే ఏర్పాటుపై 12 జలాంతర్గాములను భారతదేశం నిర్మించుటానికి సోవియెట్ ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు తాజా సమాచారం వల్ల వ్యక్తమౌతున్నది.

భారత అధికారుల బృందం ఈ మాసాంతంలో మాస్కోకు వెళ్ళనున్నది. భారత నౌకాదళానికి ఏరకం పరికరాలు బ్రిటిష్ నౌకాదళ ఉన్నందును, సోవియెట్ జలాంతర్గాముల సేకరణ ఎంత వరకు అనుసరణీయమనే విషయం ఈ బృందం పరిశీలిస్తుంది.

ఆ కారణంగా భారతీయ సిబ్బంది శిక్షణ విషయంలో చిక్కులు ఏర్పడవచ్చు.

రష్యన్లకు ఇరవయ్యవ శిక్షణ ఇచ్చే అవకాశం ఉన్నది. ఇండోనీషియా నౌకాదళం వారా వరకు సోవియెట్ సాధనాలతో కూడా కొన్నది.

రష్యాలో ఉన్నత అయ్యే తదితరు నౌకాదళ సామగ్రులను కూడా ఈ అధికార బృందం వారు పరిశీలిస్తారు.

నౌకాదళం తుది సిఫార్సులను ఎరిశీలించి పిమ్మటే కేంద్ర మంత్రివర్గం ఈ విషయంపై నిర్ణయం గైకొంటుంది.

బిటిష్ జలాంతర్గామి "ఓ బెరన్" కొనుగోలు విషయంలో ఆర్థికమైన చిక్కులు ఏర్పడినవి. దాని ఖరీదు 35 లక్షల పౌండ్లు. బ్రిటన్ సులువుగా చెల్లించే ఏర్పాటుపై దానిని విక్రయిస్తుందా అనే సమస్య ఉత్పన్నమైనది.

కెనడానుంచి రవాణా విమానాల

న్యూఢిల్లీ, జూలై 23 : కెనడాలోని హాకర్ సిడ్లే కర్మాగారం నుంచి కేరిబో స్థానిక రవాణా విమానాల కొనుగోలు ప్రతిపాదనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కెనడా ప్రభుత్వం కల్పించిన ఋణంతో ఇటీవలే కొన్ని కేరిబో విమానాలను భారత్ కొన్నది.

ప్రస్తుతం మారిన దిష్యం ఋణంతో భారత ప్రభుత్వం కెనడా నుంచి మరో కొత్త ఋణం పొందగలదేమో విమానాలను కొనడం సాధ్యపడుతుంది.

విద్యార్థుల ప్రదర్శన

బెంగుళూరు, జూలై 23 : ఈ రోజు వెయ్యిమందికిపైగా విశ్వవిద్యాలయ విద్యార్థులు తమ తరగతులకు హాజరు కాకుండా టౌన్‌హాలు ఎదురుగుండా ప్రదర్శనలు జరిపారు. టౌన్‌హాలులో యువజన కాంగ్రెసు సభకు కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆ సమయంలో ప్రారంభోత్సవం జరుపుతున్నారు.

నినాదాలు చేస్తున్న విశ్వవిద్యాలయ విద్యార్థులు శ్రీమతి ఇందిరాగాంధి ఉన్న కారు వెళ్తున్న సమయంలో మరీ పెద్దు విూరి పోయారని పోలీసువర్గాలద్వారా తెలుస్తోంది.

ప్రదర్శకులు రాళ్ళు విసరడం ప్రారంభించేసరికి పోలీసులు వారిని చెదరగొట్టటానికి లాఠీలను ఉపయోగించారు. విద్యార్థులు కొన్ని విద్యుద్దీపాలను పగలగొట్టారు. చెదరి పోతున్న విద్యార్థులు దారిన వెళ్తున్న వాహనాలపై రాళ్ళు కూడా రువ్వారు.

ఆలస్యాత వారు తిరిగి ఒకచోటచేరి అక్కడి నుంచి విధానసౌధానికి వూరేగింపుగా వెళ్ళారు.

పోలీసు అధికారులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించారు.

శ్రీ డి. ఎస్. రెడ్డి

హైదరాబాద్, జూలై 23 : ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా ఉన్న డాక్టర్ డి. యస్. రెడ్డిని విశ్వవిద్యాలయ విరాళాల సంఘం సభ్యుడిగా నియమించారు.

గుత్త యాజమాన్యం పద్ధతిన దేశంలో ధాన్య సేకరణ

మాసాంతంలో ఉన్నతాధికార సంఘం పరిశీలన

బెంగుళూర్, జూలై 23 : జాతీయ ఆహార విధానాన్ని రూపొందించే నిమిత్తం ముఖ్య మంత్రుల సమావేశం నిన్నటి రోజున ఏర్పాటు చేసిన ఉన్నతాధికార సంఘం ఈ మాసాంతంలో సమావేశమై ఆహార ధాన్యాల కొనుగోలుపై గుత్త యాజమాన్య పద్ధతాన్ని పరిశీలిస్తుంది.

ఈ ఉన్నతాధికార సంఘం పరిశీలనాంశాలను, నిబంధనలను రూపొందించడం జరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

పంటదారులకు లాభకరమైన ధరలు, సహకార సంఘాలు, ధాన్య వ్యాపార కార్పొరేషన్ నిర్వహించవలసిన పాత్ర మండలాల పద్ధతి మొదలగు అంశాలను కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది.

మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి ఇట్టి కమిటీ ఏర్పాటును సూచించగా ముఖ్య మంత్రుల సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిందని అధికార ప్రతినిధి వివరించారు.

మహా రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నాయక్, నిన్నటి సమావేశంలో ప్రసంగిస్తూ తమ రాష్ట్రంలో బొగ్గుల సేకరణపై ప్రభుత్వ గుత్త యాజమాన్య విధానాన్ని సమర్థించారనీ, తదితర మిగుల రాష్ట్రాలు కూడా ఆహార ధాన్యాల నిల్వ ఏర్పాటుకు ఇట్టి పద్ధతినే అనుసరించాలనీ అన్నారనీ అధికార ప్రతినిధి వివరించారు.

నిన్నటి సమావేశంలో అధిక సంఖ్యాకులు ఈ పథకానికి సుముఖంగానే ఉన్నారనీ, సూత్రప్రాయంగా తాము అంగీకరించినప్పటికి, లగిన అధికార యంత్రాంగం లేనందున అమలు జరపడంలో ఆశక్తులమని వారు తెలిపారు.

ఈ ఉన్నతాధికార సంఘం, వ్యవసాయోత్పత్తులపై దంత్వాలా కమిటీ నివేదికను కూడా పరిశీలించి, ముతక ధాన్యాలు స్వేచ్ఛగా సరఫరా కావడానికి తగు పద్ధతులను సూచిస్తుందని ఆ ప్రతినిధి వివరించారు.

విశాఖ బస్సు రవాణా

జిల్లాకు లెక్కిన్ ప్రయత్నం ఫలితం

విశాఖపట్టణం, జూలై 23 : బస్సులు అమ్మడం నిలిపివేయడం గురించి పరిశీలించేందుకు నిన్న రోజున్న జిల్లా కలెక్టర్ శ్రీ ఆబిద్ హుసేన్ చేసిన ప్రయత్నాలు ఫలవంతమైనాయి.

రిజిస్ట్రేషన్ పన్ను రద్దు 1600 కి పైగా బస్సులు నడపనున్నారు.

కొత్త రైల్వేమండలం ఆలస్యం కాదు

పాటిల్ హామీ

హైదరాబాదు, జూలై 22: కొత్త రైల్వే మండలం ఏర్పాటు ఒక్కరోజు ఆలస్యం కాదని నడిక్కడ దక్షిణ కేంద్ర రైల్వేమండలి పరిపాలనా భవనానికు శంకుస్థాపన చేస్తూ రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

"మా ముఖ్యమంత్రి సరదా అయిన మనిషి. ఆయనకు తండ్రి పెట్టిన పేరు ఎట్టి ఆనందం గాదు. బ్రహ్మానందం. (నవ్వు) ఒంగోలు నుంచి నాగార్జునసాగర్‌కు పరిపాలన మధ్య నుంచి కొత్త రైలుమార్గం వెయ్యమని కోరారు. నాగార్జునసాగర్ నుంచి రాయి కట్టడపు పనికి, నేను రవాణా మంత్రిగా ఉండగా శంకుస్థాపన చేశాను. ఆ ప్రాంతం సౌభాగ్య వంతం అవుతే, అందుకు నేను దోహదం చేయ గలిగి ఉంటే అంతకన్నా నాకు కలిగే బ్రహ్మానందం వేరే ఉన్నదా. (హర్ష ధ్వానాలు) ఆంధ్రయే గాదు. ఆంధ్ర ద్వారా భారత దేశమే సంపన్న వంతం అవుతుంది. ఈ కొత్త మండలపు ఏర్పాటు కృషి కొన్ని ఏండ్ల నాటిది. ఈ ఫలం పక్వమై ఆస్వాదనకు వచ్చినప్పుడు, పక్వ ఫలాన్ని అందుకునే భాగ్యం నాకు, మీ ముఖ్య మంత్రికి కలిగింది. (హర్ష ధ్వానాలు) అందుకు మేము గర్విస్తున్నాం.

మీ కీ కొత్త మండలం ఏర్పాటు నాకు సంతోషకరం. ఈ మండలం ఏర్పాటు ఒక రోజు కూడా ఆలస్యం కాదు.

ఈ భవన శంకుస్థాపనతో యింకు మించు ఈమండలానికేనేను (ప్రారంభోత్సవం చేస్తున్నాను." (దీర్ఘహర్ష ధ్వానాలు.)

రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి యంత్రాంగం

కేంద్రప్రభుత్వానికి కాంగ్రెస్ కార్యవర్గం సిఫార్సు

బెంగుళూరు, జూలై 23 :

రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాలకు సంప్రదింపుల ద్వారా పరిష్కారం కుదరక పోతే ఆయా సమస్యలకు తుది పరిష్కారం త్వరగా సాధించేందుకు ఒక యంత్రాంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం సిఫార్సు చేసింది.

రాష్ట్రాల మధ్య సుప్రధానం అనే విషయంపై ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానంలో రాష్ట్రాల మధ్య వివాదాలు రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొనిగాక, దేశాన్ని దృష్టిలో పెట్టుకుని లోచించాలని కోరటం జరిగింది.

తీర్మానం పూర్తి పాఠం యిది :

ప్రజలకు లిండి, బట్ట, వసతివంటి జీవితావసరాలు ఏర్పాటు చేయటంలో అర్థికాభివృద్ధి కొరకు దేశం చేస్తున్న ప్రయత్నం ప్రజల సమైక్య కృషివలనే సాధించడానికి వీలవుతుంది. రాష్ట్రాల మధ్య సరిహద్దు సమస్యలు, నదీజలాల సమస్యలూ, విద్యుచ్ఛక్తి సరఫరావంటి చిల్లర సమస్యల పట్ల ప్రాధాన్యత యివ్వక, ఈ లక్ష్యం సాధించడానికే సర్వప్రయత్నాలు జరగాలి.

వివిధ రాష్ట్రాలమధ్య తలెత్తిన సమస్యలన్నీ పరస్పర సంప్రదింపుల ద్వారానే పరిష్కరించు కొనాలని అఖిలభారత కాంగ్రెసు సంఘం కోరుతున్నది. దీనికై అన్నివర్గాలు సంపూర్ణ హృదయంతో కృషిచేసి న్యాయమైన నిర్ణయాలకు రావాలి. అట్టి నిర్ణయాలు చేయజాలని చోట్ల రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి ఒక యంత్రాంగం ఏర్పాటు చేయాలని ఎ. ఐ. సి. సి. సిఫార్సు చేస్తున్నది.

కావలయును

వాలీలకు, గుండీలకు, స్టేషనరీ సామానులకు ఏజంట్లు కావలెను. కాంపీల్సుకు వ్రాయండి.
India Button Company,
Bara Bazar, Calcutta-7.

కావలెను

నెలకు 120 రు. నుండి 220 రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంట్ స్టేషన్ మాష్టర్లుగను, P.U.C; H.S.C, S.S.L.C. and Matric Passed or failed Boys & Girls) శిక్షణపొందుటకు కావలెను. 1 రు. ఎం. ఒ. పంపిన ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును.
Principal, B T. & T. T College,
Brodipet Guntur-2 Regd. By Govt.

అనంతపూరు మునిసిపాలిటీ

కావలెను

హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగమునకు అర్హత గల అభ్యర్థులనుండి 31—7—65 తేదీన గాని అంతకు ముందుగాగాని ఈ క్రింది నంత కపుదారునిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థి శానిటరీ ఇన్‌స్పెక్టర్సు కోర్సు తప్పక పాసై ఉండవలెను. 18 మరియు 30 ఏండ్ల మధ్య వయస్సువారై యుండవలెను. ఈ ఉద్యోగము తాత్కాలికము మరియు జీతం స్కేలు రు. 80—4—100—5—150 ఇవ్వబడును.

అనంతపూరు, 17—7—65 } ఎం. ఏ జబ్బార్, మ్యూనిసిపల్ & స్పెషల్ ఆఫీసర్.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

వైద్య శ్రీ గ్రంథే

రఘు రామగు ప్రగారి పర్యటన

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, పక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి, డయాబెటిస్. (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు. పరిణామాలూలు. (కడుపు నొప్పులు). నన్నపాటివారు లావగుటకు, సమస్త మొండివ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారిలో సంప్రదించుటకు రుసుము రూ 5— (పాతరోగులకు సలహా ఉచితము)

గమనిక : ఔషధములు తీసుకొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు అర్థరిచ్చువారు డాక్టరుగారికి కనీసం రు 20 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. అవ్వని మందులు ఏపరిస్థితులలోనువాపస్ తీసికోబడవు, తీసికొన్నఅడ్వాన్సులు వాపస్ యివ్వబడవు

విజయవాడ—2: 25 ఆదివారము 26 సోమ. పగలు 12 గంటలవరకు మోడరన్ కేఫ్, గవర్నరుపేట, ఫోన్ 2533

రాజమండ్రి: 27—7—65 మంగళవారం నుండి 28 బుధవారం పగలు 12x ం. వరకు జిల్లా లాడ్జి, జండాపంజా వీధి. (హోటల్‌మార్పు గమనింపవలెను).

కాకినాడ : 29—7—65 గురువారం ఉ. 9 నుండి సా. 3 గం. వరకు సత్యా లాడ్జింగు, మంత్రిప్రగడవారి వీధి

విశాఖ—4 : 30—7—65 శుక్రవారం పగలు 2 గం. నుండి సా. 6 గం. వరకు కనకదుర్గా నివాస్, లాడ్జింగు & బోర్డింగు, డాబాగార్డెన్స్, ఫోన్ నెం. 2288

ఖమ్మం : 1—8—65 ఆదివారము మైసూరుకేఫ్, హైరోడ్ ఫోన్ నెం. 166

హనుమకొండ: 2—8—65 సోమవారం అన్నపూర్ణా లాడ్జి, బస్‌స్టాండువద్ద

హైదరాబాదు: 3—8—65 మంగళవారము పగలు 2 గం. నుండి 4 వ తేది బుధవారం పగలు 12 గం. వరకు శంకరాషేర్ హోటల్. ఆఫ్‌జల్‌గంజి, ఫోను 41817

కర్నూలు : 5—8—65 గురువారము రవిప్రకాశ్ లాడ్జింగ్, ఫోన్ 300

గుంటకల్లు: 6—8—65 శుక్ర వ. 11 నుండి సా. 3 బృందావన్‌లాడ్జి రీగల్‌దగ్గర

అనంతపురం : 7—8—65 శనివారం శాంతినివాస్, రిక్రియేషన్ రూంస్

హిందూపురం: 8—8—65 ఆది పగలు 12 నుండి 4 గం. వరకు వంజంజేశ్వర బిల్డింగ్స్

బెంగుళూరు—9: 9—8—65 సోమవారం పగలు 2 గం. నుండి సా. 6 గం. వరకు తాజమహల్ హోటల్, ఫోన్ 73091

బళ్ళారి: 11—8—65 బుధవారం పగలు 1 గం. నుండి సా, 6 గంటల వరకు గార్డెన్ హోటల్, ఆదోని బస్‌స్టాండువద్ద ఫోన్ నెం. 286.

ఫోన్ నెం: 22

టెలిగ్రామ్స్: LEPSIN (లెప్సిన్) మార్కాపురం (P. O.) కర్నూలు జిల్లా. (A.P.)

ఇట్లు, మేనేజరు, అమరజ్యోతి ప్రొడక్ట్సు పి. బి. నెం. 26

ఎప్పుడైనా, ఎక్కడైనా అమితానందాన్ని పొందండి

ఫిలిప్స్ ట్రాన్సిస్టర్లతో



ట్రాన్సిస్టర్ ఏస్

B5CA49T

సంగీత సరళ ఆనందము తగ్గించడానికి రెండు ప్రక్కల లౌడ్ స్పీకర్లు అమర్చబడ్డాయి. ఇంకా అధునాతనమైన లో-రైన్ కాయిల్-పుష్‌పుల్. లోన్ కంట్రోల్-లోపలే అమర్చబడిన ఏరియల్స్ యిందులో విశేషాలు.

9V బ్యాటరీ; 7 ట్రాన్సిస్టర్లు+2 డయోడ్లు, 4 పేవు బ్యాండ్స్; ఉన్నవి వెలః రు. 665/- ఎక్సైజ్ సుంకంతో సహా (ఇతర పన్నులు అదనం)



ట్రాన్సిస్టర్ మైనర్

B4CA39T

బాస్ స్పీకర్‌తో కూడిన నిరంతరమైన టోన్ కంట్రోల్-సెల్ఫ్ రిరిజ్ స్పీకర్‌తో డయల్ లైటు, లోపం అమర్చబడిన ఏరియల్ యిందులో విశేషాలు—

9V బ్యాటరీ; 4 పేవు బ్యాండ్స్; 7 ట్రాన్సిస్టర్స్+2డయోడ్లు. ఉన్నవి వెలః రు. 415/- ఎక్సైజ్ సుంకంతో సహా (ఇతర పన్నులు అదనం)



ట్రాన్సిస్టర్ ఫిలెట్టినా

B2CA49T

ఇందులో సులభంగా ట్యూన్ చేయడానికి పొడవైన డయల్. యింకా పెనుక ప్రక్కన హాండ్‌గ్రిప్. ఉంటాయి.

6 ట్రాన్సి

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఆషాఢ బహు పౌర్ణమి: 1965 సం. జూలై 24 శనివారం శని ఏకాదశి: తె. 2–56; కృత్తిక: ఉ. 9–24; వర్జ్యం: రా. 12–51 మొదలు 2–24 వరకు.

1965 సం. జూలై 25 ఆదివారం ఒడి ద్వాదశి: రా. 12–58; రోహిణి: ఉ. 8–33; వర్జ్యం: మ. 1–54 మొదలు 3–25 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుమీ
పరాయణము పరమ ధర్మపథములికెల్లన్.
(మహాభారతము)

శ్రీవిశ్వావసునామ సం. ఆషాఢ బహు పౌర్ణమి
శనివారం

శ్రీ పాటిల్ హామీ

—o:o—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రొత్త రైలు మార్గాల అవసరాన్ని పురస్కరించుకొని మూడవ ప్రణాళిక లోనే చేర్చవలసినదిగా కోరుతూ 7 మార్గాలను సూచించివుంది. ఆ సూచించిన 7 మార్గాలలోను ఒంగోలు–సికింద రాబాదు లేక హైదరాబాదు మార్గం ఒకటి. దీన్ని నాగార్జునసాగర్ మీదుగా నిర్మించడంలో వున్న వీలును, సౌలభ్యాన్ని కూడా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంవారికి వివరించి వుంది.

ఆ వీలు, ఆ సౌలభ్యం ఏమిటో నిన్న సికిందరాబాదులో ముఖ్యమంత్రికూడా వివరించారు. "ఈ క్రొత్త రైలు మార్గంచేత మద్రాసుకు ఆంధ్ర రాజధాని 110 మైళ్లు దగ్గర అవుతుంది. 25 లక్షల ఎకరాల సుక్షేత్రం మీదినుంచి అది వస్తోంది. 15 లక్షల టన్నుల బియ్యం ఈ ప్రాంతంలో ఉత్పత్తి అవుతివి. ఈ రైలు మార్గం వేస్తేనేకాని వాటి రవాణాకు అవకాశం లేదు" అన్నారు.

ఇప్పుడు రైల్వేమంత్రి శ్రీ పాటిల్ ఈ వాదంలోని బలాన్ని గుర్తించారు. అందుచేతనే ఈ ఒంగోలు – నాగార్జునసాగర్ – సికింద రాబాదు రైలుమార్గం దర్యాప్తు జరిపించగలమని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆ అభ్యర్థనలోను, శ్రీ పాటిల్ ఈ హామీలోను ఇంతవరకు ప్రణాళికా సంఘంకాని, కేంద్ర ప్రభుత్వంగాని గుర్తించని, అంగీకరించని ఒక క్రొత్త సూత్రం ఇమిడివుంది. అది ఇప్పుడు ఒక విధంగా గుర్తించబడుతున్నది.

ఇంతవరకు దేశంలో క్రొత్త రైలుమార్గాలను నిర్మించడంలో క్రొత్త పరిశ్రమలు-ముఖ్యంగా భారీ పరిశ్రమలు – ఏర్పడుతున్న ప్రాంతాలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. అట్లా అని సూత్రాలుకూడా వేశారు. వ్యవసాయం ఇక్కడ గుర్తింపబడలేదు. జంట రైలు మార్గాలువేస్తే వ్యావసాయికపు సరుకు రవాణాకు సరిపోతుందను కొన్నట్లు వున్నారు. అందు చేతనే వ్యావసాయికపు ప్రాంతాలకు క్రొత్త రైలుమార్గాలు ఏమీ ఈ మూడు ప్రణాళికలలోనూ మంజూరు కాలేదు. ఇప్పుడు ఈ ఒంగోలు-నాగార్జునసాగర్-సికింద రాబాదు మార్గాన్ని దర్యాప్తు చేస్తామని అయం అంగీకరించడం ఈ నూతన సూత్రాలన్నీ కూడా గుర్తిస్తున్నట్లు అర్థమవుతున్నది ఇందుకు శ్రీ పాటిల్‌కు ఆంధ్రులు ధన్యవాదాలు చెప్పకి తప్పదు

అయితే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పూర్వం కేంద్రానికి ఈ ఒంగోలు – సికింద రాబాదు రైలుమార్గం అవసరాలు వివరిస్తూ తర్వాతి ఆ మార్గాన్ని అదిలాబాదు జిల్లాలోని సిరిపూరు కాగజ్‌నగర్ వరకు విస్తరించాలని అనగా బ్రాడ్‌గేజిగా విస్తరించాలని కోరివున్నది ఇది కూడా శ్రీ పాటిల్ హామీలోనే మంజూరు కాగలదని ఆశిస్తున్నాము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన రైలుమార్గంలో కొత్త గూడెం, విశాఖపట్టణం రైలు మార్గం కూడా వుంది. ఇప్పుడు ఆ మార్గం బైలదిల్ల వరకు పొడిగింపబడే దర్యాప్తు కొనసాగింపబడుతున్నది. ఆంధ్ర ప్రభుత్వం ఈమార్గాన్ని ఇప్పుడు కొవ్వూరు వరకు విస్తరించవలసిందిగా అభ్యర్థిస్తున్నది. ఈ అభ్యర్థననుకూడా సానుభూతితో పరిశీలించగలమని శ్రీ పాటిల్ హామీ ఇచ్చారు. మనం కోరిన తక్కిన రైలుమార్గాల విషయం ముందు ముందు ఆలోచించుకోగల సావకాశం వున్నా పని జరిపించడానికి గ్రహించడానికి ఈ రైలుమార్గాలనైనా సమగ్రంగా నిర్మించడానికి ఆ మోదిస్తే ఆంధ్రకు ఇంతవరకు జరుగుతూ వస్తున్న అన్యాయాన్ని కొంత వరకైనా రహితం చేసినట్లు అవుతుంది. ఇందుకుకూడా శ్రీ పాటిల్ అండ మనకు లభించగల దనడంలో ఎటువంటి అనుమానం లేదు.

ఆహార సమస్య: మిగులు రాష్ట్రాలు

—:o:—

బెంగుళూరులో ముఖ్యమంత్రులు సమావేశమైనారు. ఆహార సమస్యను గూర్చి చర్చించారు. ఈ సమస్యకు సంబంధించిన జాతీయ విధానం తాలూకు నిర్ణయాలను ఆగస్టు దాకా వాయిదా వేశారు. దానిని నిర్ణయించడం కోసం దానికి ఒక తుది స్వరూపం ఇవ్వడం కోసం, సంఘం అంబూ చెయ్యకుండా పని జరగదు కాబట్టి ఒక సంఘాన్ని వేశారు. ఈ సంఘం వచ్చే సంవత్సరానికి నాల్గవ ప్రణాళిక అంతకు పనికి వచ్చే జాతీయ విధానాన్ని నిర్ణయిస్తుంది.

ఇప్పటికి రెండు మూడు ప్రణాళికలుగా ఈ నిర్ణయాలు జరుగుతూనే వున్నాయి ప్రణాళికా పద్ధతి అన్నది కేంద్రాయత్తం అయినప్పుడు అవుతూ వస్తే విధానాలు జాతీయ దృష్టిలో గాక రాష్ట్రీయ, ప్రాంతీయ దృష్టులతో ఎట్లా కొనసాగుతున్నాయో అర్థం కాకుండా వుంది. ఇప్పుడు అనుసరింపబడుతున్న విధానం కూడా జాతీయ దృష్టితో ఏర్పడినదే గాని, రాష్ట్రీయ ప్రాంతీయ దృష్టులతో ఏర్పడినది కాదు. అందువల్ల ఇప్పుడు ఈ ముఖ్యమంత్రుల సభలో ప్రధాన మంత్రి జాతీయ దృష్టి వైఖరి మొదలైన అంశాలను ప్రస్తావించడంలో అంతగా అర్థం కనిపించదు.

అదే విధంగా ప్రధాన మంత్రి ఈసందర్భంలో మిగులు రాష్ట్రాలను గురించి మాట్లాడారు. జోనులో నిజంగా మిగులు రాష్ట్రాలని చెప్పదగినవి రెండే రాష్ట్రాలు కనిపిస్తున్నాయి పంజాబ్-హరియాణా రెండు-మధ్యప్రదేశ్ ఈ రెండు రాష్ట్రాల సజ్జను, ఆహార ధాన్యోత్పత్తి వ్యవహారాలకి సంబంధించినంత వరకు కేంద్రం ఉచితమైన విధానాలను అనుసరించడం లేదు. అటువంటి పరిస్థితిలో మిగులు రాష్ట్రాల బాధ్యతలను గురించి మాట్లాడి ఏమి లాభం?

నర్మదా లోయ ప్రాజెక్టు వ్యవహారం సంగతి పరిశీలిస్తే మధ్యప్రదేశ్ ఎదుర్కొన్న అవస్థ ఏమిటో వ్యక్తం అవుతుంది ఆంధ్రప్రదేశ్ అవస్థలకు నాగార్జున సాగర్ ప్రథమ ఉదాహరణంగా వుంది. ఈ ప్రాజెక్టును కేంద్రం తీసుకొని త్వరితగతిని పూర్తి చేస్తే 15 లక్షల టన్నులకు పైగా బియ్యం దేశానికి-ఆంధ్రకు కాదు-లభ్యం అవుతుంది. ఈ ఒక్క ప్రాజెక్టుమ పూర్తి చేస్తే దేశంలో బియ్యం సమస్య చాలా వరకు తీరిపోతుంది. అటువంటి పరిస్థితిలో కేంద్రం వట్టి ప్రాలుమాలికలకు దిగుతూ వ్యవహరిస్తున్నదంటే ఆహార సమస్య విషయంలో శ్రద్ధతో పని చేస్తున్నదని అనడానికి జంకు కలుగుతుంది.

ఈ విధంగా మన ఆహార ధాన్యోత్పత్తి విధానం ఆహార ధాన్యంకూడా అస్తవ్యస్తంగా వుంటున్నాయి. ముఖ్యమైన నిర్ణయాలు జరగడానికి ఏండ్లు వూండ్లు పడుతున్నాయి బెంగుళూరులో ఆహార విధానాన్ని గురించి అంతా తేల్చివేస్తామంటూ ప్రచారం జరిగినంత కాలం, దాన్నిగురించిన నిర్ణయాలను వాయిదా వేయడానికి పట్టలేదు. మరి ఆగష్టులోకూడా ఈనిర్ణయం జరుగుతుందన్నమాట ఏమిటి?

పోతే ఇందుకుగాని, ముందుగాని ఈ ఆహార సమస్యకు సంబంధించి ఏమి నిర్ణయం తీసుకున్నా కేంద్రం ఒక్క జాగ్రత్తను వహించాలి. దేశంలో కొన్ని రాష్ట్రాలను డబ్బు పంటలకు, పరిశ్రమలకు వదలి, కొన్ని రాష్ట్రాలను వాటికి ఆహార ధాన్యాలను సరఫరాచేసే పలసలుగా దిద్దే యత్నం జరిగితే, అప్పుడు దేశం యావాక్కు అభివృద్ధియే పూర్తిగా కుంటుపడిపోతుంది. ఇప్పుడు మిగులు తెరుకు రాష్ట్రాల ప్రస్తావన జరుగుతున్నదంటే మిగులు రాష్ట్రాలకు హెచ్చరించడం ఇప్పటి లోనే మొట్టమొదటగా అన్నంటే అధికారంలో వున్నవారు, అందువల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో ఏర్పడగల అవ్యవస్థను గమనించడం లేదనే చెప్పవలసి వస్తున్నది.

సౌరాష్ట్రలో అతివృష్టి

రాకపోకలు విచ్ఛిన్నం: 5 గురి మృతి

రాజకోట, జూలై 23: ప్రతం మూడు రోజులుగా సౌరాష్ట్ర ప్రాంతంలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నందున, రోడ్లపై రాకపోకలు టెలిగ్రాఫ్, టెలిఫోన్ వార్తా సౌకర్యాలు పూర్తిగా విచ్ఛిన్నమైపోయాయి.

భావనగర్ జిల్లా గడిఘర్ తాలూకాలో రోజడా గ్రామంలో పరిసర మూలంగా బడుగులు ప్రజలు కొట్టేయాలరు. వర్షములు ప్రారంభమైన తరువాత ఈ ప్రాంతంలో వరదం పెరైదరి సంఖ్య ఈ బడుగురిలో కనీ 14 అయింది.

మాలియా తేపుర్బుగం విపరీతంగా డ్యుబిలిస్తుంది. ఒక మనిషి చనిపోయాడు. 400 కుటుంబాలు నిరాశ్రయులైనాయి. 8 ఇళ్ళు, 400 పశువులు నేలమట్టమయ్యాయి.

అమేలి జిల్లాణంలో పరిసరాలు పల్లపు ప్రాంతాలు మునిగిపోయినవి. టెలిగ్రాఫ్ స్తంభాలు కూలిపోయాయి. టెలిఫోన్ వార్తా సౌకర్యాలు విచ్ఛిన్నమైనాయి.

సురేంద్రనగర్ వార్వాడ్ ప్రాంతంలో మంగళవారం రాత్రి జడివాన వల్ల చెట్లు కూలిపోయాయి. భోగోవేది వెళ్లవలసి ఉంది.



అంతర్జాతీయ కార్మిక సంస్థ: సహకార సాధనకు మార్గదర్శి

అంతర్జాతీయ కార్మిక సంస్థ మానవ సంక్షేమ సాధనమట్లు శ్రద్ధవహించడమేగాక కార్మికుల భౌతిక, నైతిక, మానసిక పురోభివృద్ధికి ఒక ప్రణాళికనుకూడ రూపొందించి నున్నది. శాంతి, సహకారాల మధ్య ప్రజాస్వామిక వ్యవస్థనంతటిని పటిష్టంచేసి, సంఘటితపరచడానికి ఈ కృషి విశేషంగా తోడ్పడుతుంది అని హిల్ పెరిగోల్ తన "అంతర్జాతీయ కార్మిక సంస్థ" అనే గ్రంథం తుది పలుకులో పేర్కొన్నారు. ఆ గ్రంథం 1926లో ప్రచురించారు. అనాటి ఆయన జోస్యం ఈనాడు అక్షరాలా నిజమైంది.

అంతర్జాతీయ కార్మికసంస్థ, సహకార సూత్రం ప్రతిపదికగా, నెలకొల్పడం జరిగింది. ఆ సంస్థ సాధించిన విజయాలన్నింటికీ సహకార సిద్ధాంతమే కీలకం.

ఈ సంస్థ తొలి ప్రపంచ యుద్ధానంతరం ఆవిర్భవించింది. ప్రపంచ కార్మికుల స్థితిగతులను మెరుగుపరిచే జాతీయ, అంతర్జాతీయ విధానాలను రూపొందించేందుకు ఈ సంస్థ ఒక సాధనమంటిది. తదాది ఈ సంస్థ తన కార్యకలాపాల నిర్వహణకు సహకార సిద్ధాంతాన్ని అనేక రూపాలలో అమలుపరచి, ప్రపంచ ప్రజల హర్షామోదాలను ఇంతగా పొందగలదని, అంతర్జాతీయ కార్మిక సంస్థ నిబంధనావళిని రూపొందించిన మార్గదర్శకులే ఊహించి ఉండరు.

త్రైపాక్షిక వ్యవస్థా నిర్మాణం

సమ్మతితో వివాదం తీసుకురావాలన్న సిద్ధాంతంలో ఈ సంస్థ రూపొందించిన పథకం ప్రకారం, ప్రభుత్వ ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులూ 2 : 1 : 1 నిష్పత్తిలో ఒక త్రైపాక్షిక సంఘాన్ని నెలకొల్పడం ఈ సంస్థయొక్క విశిష్ట లక్షణం. ఈ మూడు వర్గాల ప్రతినిధులూ ఈ సంస్థ పాలకవర్గంలోనూ, అంతర్జాతీయ కార్మిక సభలోనూ నిర్ణయాలుచేస్తారు. ఆ నిర్ణయాలు మూడు వర్గాలలోని అధిక సంఖ్యాకులు చేసిన నిర్ణయాలుకాబట్టి ఈ సంస్థ చిరస్థాయిగా నిలిచే శాశ్వతమైన పరిణామను సాధించగలిగింది.

పాలకవర్గంలోను అంతర్జాతీయ కార్మిక సమావేశభరోసూ ప్రభుత్వ ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు సై నిష్పత్తిలో ఉండాలన్న సిద్ధాంతాన్ని ఆ సంస్థ తాలూకు పారిశ్రామిక సంఘాలు, సలహా సంఘాలు, ప్రాంతీయ మహాసభలకు కూడ వర్తింపచేశారు. ప్రత్యేక రంగంలో ప్రత్యేక రకమైన కృషిని నిర్వహించడానికి వివిధ రకాల సంఘాలనూ అంతర్జాతీయ కార్మిక సంస్థ నెలకొల్పుతూ ఉంటుంది. ప్రణాళిక సంఘాలకూ, సలహాదారుల సంఘాలకుకూడా ఈ సిద్ధాంతాన్ని వర్తింపచేశారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ సభ్యత్వంగల దేశాలు, స్వతంత్ర దేశాలే అయినా, ప్రపంచ కార్మిక సంస్థ తాలూకు వివిధ సంఘాల నిర్ణయాలను అమలు పరిచే విషయంలో ఆయా దేశాలకు సమ్మతిపై ఒప్పిస్తారు. నిజానికి, ఆ నిర్ణయాలన్నీ సభ్యత్వంగల దేశాలలో చర్చించబడాలని చేసినవే.

అంతర్జాతీయ ప్రమాణాలు

అంతర్జాతీయ కార్మిక మహాసభ నిర్ణయించిన కట్టుబాట్లు, చేసిన సిఫారుసులూ, ఈ సంస్థకు వెన్నెముక వంటివి. అవన్నీ అంతర్జాతీయ కార్మిక నియమావళి పేరుతో చలామణి అవుతున్నాయి. కార్మిక వర్గాలమధ్య ప్రధానమైన 122 నియమాలూ, సరే అన్నీ సిఫారుసులూ ఇప్పటివరకూ ఈ సంస్థ చేసింది. 1964 ఆరంభం, 3000 నియమాలు ఆమోదించడం జరిగింది. అంటే ఈ అంతర్జాతీయ ఒప్పందాలు చాలా దేశాలు ఆమోదించాయన్నమాట. వాటిని ఆమోదించడం ఒకగకపోయినా, ఆ నియమాలు సిఫార్సులూ, ఆర్థిక, సాంఘిక విధానాలకు మూలసూత్రాలుగా పరిగణిస్తున్నారు.

సాంకేతిక సహకారం

అంతర్జాతీయ కార్మిక సంస్థ సాంకేతిక సహాయ కార్యక్రమం ప్రపంచ ప్రజల జీవనప్రమాణాలను పెంపొందించడానికి,సహకార దృక్పథాన్ని మరింత విస్తరింప చేయడానికి సాయపడుతున్నది. దానినే ఇప్పుడు సాంకేతిక సహకార కార్యక్రమం అని పిలుస్తున్నారు. యునైటెడ్ నేషన్స్ 1950లో సాంకేతిక సహాయ విస్తరణ పథకాన్ని రూపొందించడం, 1959లో ప్రత్యేక నిధిని నెలకొల్పడంలో, ఈ కృషికి మరింత బలం చేకూరింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ అజ్మాయిషీలో ఉన్న వివిధ యాలకు సంబంధించినంతవరకూ, సాంకేతిక సహాయ విస్తరణ పథకం నిర్వహణలో సంబంధం కలిగియున్నది. యునైటెడ్ నేషన్స్ ప్రత్యేక నిధి నిర్వహణ సంస్థగాకూడా పనిచేస్తున్నది. దీనికితోడు ఈ సంస్థ బడ్జెట్‌లోని ధనంలో నిర్వహించబడే సాంకేతిక సహకార్యక్రమంకూడా ఉంది. ఈ సంస్థ సాంకేతిక సహకార పథకంక్రింద జరుగుతున్న కృషి ఈ సంస్థ తాలూకుచట్టనిర్మాణపరిధిలో సమంగా ఉన్నది. ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికి సంబంధించిన జాతీయ ప్రణాళికల కనుగుణంగా ఈ సంస్థ సహాయ సహకారాలు సంధానిస్తున్నది.

శ్రీ వి. ఎఫ్. ఆర్. మీనన్

దారిద్ర్య నిర్మూలన కృషి

దారిద్ర్య నిర్మూలన కృషిలో ఈ సంస్థ పాత్ర చెప్పుకోదగ్గదంతగా కన్పించకపోయినా, ఈ సంస్థ రూపొందించే చట్టాలూ, నిర్వహించే సాంకేతిక సహకార కార్యకలాపాలూ, కార్యక్రమాలూ,పథకాలూ, దారిద్ర్యాన్ని నిర్మూలియడానికి, భద్రతను కల్పించడానికి, వివిధ ప్రభుత్వాలకు, ప్రజలకూ సహాయపడడానికి ఉద్దేశింపబడినవే. ఫిలడెల్ఫియాలో జరిగిన ఈ సంస్థ 26వ వార్షిక సమావేశములో 'దారిద్ర్యం' ఎక్కడవున్నా అది అక్కడి ప్రజల శ్రేయస్సుకు ప్రమాదకరం అన్న తన ప్రాథమిక సిద్ధాంతాన్ని పునరుద్ఘాటించింది. ఈ విస్తృతాత్మక సిద్ధాంతం ప్రపంచ దేశాలన్నింటిలో బ్రహ్మాండమైన హర్షాన్ని తెచ్చింది. సంపన్న దేశాలు ఈనాడు బడుగుదేశాలకు సహాయం చేయడానికి ముందుకు వస్తున్నాయంటే అంతర్జాతీయ సహకారరంగంలో నూతనశకం ప్రారంభమై నడవనున్నదనే.

అంతర్జాతీయ సమాచార కేంద్రం

అంతర్జాతీయ కార్మికసంస్థ కార్యాలయం, ఆర్థిక, సాంఘిక, కార్మిక విషయాల సమాచార కేంద్రంగా పనిచేయాలని ప్రపంచ కార్మిక సంస్థ నిబంధనావళిలో పొందించిన మహనీయులు నొక్కి వక్కాణించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇప్పటికి 40 ఏళ్ళుగా సాగిస్తున్న కృషి అద్భుతమైనది. జెనీవాలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం, గ్రంథాలయం పత్రాలయం విలక్షణమైన, విశిష్టమైన విజ్ఞాన కేంద్రాలుగా పరిఢవిల్లుతున్నాయి. ప్రభుత్వోద్యోగులు, యజమానులు, కార్మికోద్యమ నాయకులు, ఉద్యోగులూ, విధానాలను నిర్ణయించేవారూ, పరిశోధకులూ, అందరు సందేహం వచ్చినా తీర్చుకోగలిగిన దృఢ విశ్వాసంతో, ఆ సంస్థ సహాయం కోరుతున్నారు. కార్మిక వ్యవహారాలకు సంబంధించిన ఆర్థిక, సాంఘిక, న్యాయశాస్త్ర అంశాలను గురించి తెలుసుకోడానికి ఈ కార్యాలయానికి ఏ టేబూ అనేక టేబులు వస్తాయి.

ఇతర అంతర్జాతీయ సంస్థలలో సహకారం

యునైటెడ్ నేషన్స్ తాలూకు అంతర్జాతీయ సంస్థలలోనూ, ఇతర అంతర్జాతీయ సంస్థలలోనూ సహకరించడం ప్రపంచ కార్మిక సంస్థ కార్యకలాపాలలో ఒకటి. పాంతేతిక సహకారరంగంలో ఈ సంస్థ నిర్వహిస్తున్న కృషి లోగడే వివరించడం జరిగింది. శాంత్వెడార్, పెరూ, బొలీవియాలలోని అనాది ప్రజలను జాతీయ జీవన విధానాలలో విలీనం చేయడానికి యునైటెడ్ నేషన్స్, ప్రపంచ కైఅ్ల నిక సంస్థ, ప్రపంచారోగ్య సంస్థ, ప్రపంచ వ్యవసాయసంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆయా దేశాల ప్రభుత్వాలతో సహకరించి కృషి చేస్తున్నాయి.

మానవ జాతినంతనూ ఏక కుటుంబంగా తీర్చిదిద్దడమే యునైటెడ్ నేషన్స్ తాలూకు అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న కృషి. ఆ కృషిలో భాగంగా,యజమానులు, కార్మికులమధ్య సామరస్యాన్ని సాధించడానికి అంతర్జాతీయకార్మిక సంస్థ పాటుపడుతున్నది. జీవనప్రమాణాల పెంపుదలవల్లనే ఈ లక్ష్యం సిద్ధించగలదని ఈ సంస్థ విశ్వాసం.

అంతర్జాతీయ సహకార సంవత్సరం జరపాలని సూచించిన మన జనవర్లాల్ నెహ్రూ పరిశ్రమికరంగంలో సహకార సాధనకు విశేషంగా కృషిచేశారు. 1958లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా ప్రాంతీయ మహాసభలో ఆయన మాట్లాడుతూ, "ద్వేషం, పగ, సంఘర్షణల కతీతమైన సహకార దృక్పథాన్ని మనం అలవరచుకోడం అత్యవసరం. ఇక ముందు పరిశ్రమలనుకూడ సహకార సంస్థలుగా తీర్చిదిద్దకపోతే సంఘర్షణలు శాశ్వతంగా ఉంటాయి కాబట్టి మనం ఆశించినంతగా లక్ష్యదశయాన్ని సాధించజాలం" అన్నారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థకూడా అదే దృక్పథంలో, సాంఘిక న్యాయం అన్న జ్యోతిని చేత ధరించి, అంతర్జాతీయసహకార సాధనకు నూతన మార్గాలను అన్వేషిస్తున్నది. ముఖ్యంగా అంతర్జాతీయ సహకార సంవత్సరంలో ఆర్థిక సాంఘికరంగాలలో తాను నిర్వహించవలసిన ప్రముఖపాత్రను గుర్తించుగలదు.

** దినఫలం **

మేషం వ్యవహారాలు: జూలై 24 శనివారం— తిథి మంచిది. మధ్యాహ్నం గం. 1.5 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది 25 ఆదివారం— ఉదయం గం. 6—53 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలు: జూలై 24 శనివారం తిథి మంచిది. మధ్యాహ్నం గం. 1—5 వరకు నక్షత్రం మంచిది కాదు. (ధ్వజయోగం మంచిది) తరువాత సామాన్యం (స్థిరవృషయోగం మంచిది) 25 ఆదివారం— ఉదయం గం. 6.53 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. మధ్యాహ్నం గం. 11—34 వరకు నక్షత్రం సామాన్యం (ధాత్రియోగం మంచిది.) తరువాత మంచిది (సిద్ధయోగం మంచిది) పర్యవసానము, దుర్ముహూర్తమును గమనించి పనిచేయ)

24-7-1965 శనివారం

(శక సం 1887 శ్రావణమాసం 2)

మేషం

ఆర్థికవ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు విరాటంగా నెరవేరుతాయి. ఆశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే సాయంత్రం అనుకూలంగా ఉంటుంది.

వృషభం

విస్తృతికంటే యీ దినం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. శుభ కార్యాలు విషయంలో అభివృద్ధిని సాధించగలరు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో ఆకస్మికంగా అనుకోని వ్యయప్రయాసలకు గురి కావలసివస్తుంది. సాహసముతో మొదిన వ్యవహారాల్లో యితరుల జోక్యం వలన నష్టం వస్తుంది. ప్రయాణాల్లో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. పునర్వసూ నక్షత్ర జాతకులు మిగిలినవారి కంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీరు యిదివరకు ప్రారంభించిన వ్యవహారాలు యిప్పుడు పూర్తి చేయగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకొన్నంత ప్రోత్సాహకరంగా ఉండవు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. ఆశ్లేషా నక్షత్ర జాతకులు మాత్రం సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

వ్యాపారంలో మీ ఆలోచనలు తగిన అవకాశాలు లభిస్తాయి. వృత్తిలో మీ ఎదుట పోగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగా ఉంటుంది.

కన్య

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి గాని కొన్ని వ్యవహారాల్లో కార్యసాధనకోసం మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించవలసి వస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం అంత బాగా ఉండదు.

తుల

మీరు యిదివరకు ఎంతో కృషి చేసి ఒక దారికి వచ్చిన వ్యవహారాలు ఫలోన్ముఖం కాబోయే సమయంలో కొత్త సమస్యలు తలయెత్తడం వలన ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా వేయడం మంచిది. విశాఖా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. వృత్తిలో మీతోనవాకాశాలకోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. అలంకార వస్తువులు కొంటారు. అనూరాధానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే సాయంత్రం బాగా ఉంటుంది.

ధనుస్సు

ఇతరుల నిమిత్తం మీరు యే ప్రయత్నం చేసినా సులువుగా నెరవేరుతుంది. కాని మీ స్వంత వ్యవహారాల్లో మాత్రం చాలా ప్రతిఘటనను యెదుర్కోవలసి వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో మెప్పుకు రాని బాధ్యతను వహిస్తారు. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. శ్రవణ నక్షత్ర జాతకులకు మాత్రం సాయంత్రం అంతబాగా ఉండదు.

కుంభం

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. కళాకారులకు యోగవంతమైన సమయం. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

లావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అంత అనుకూలంగా ఉండకపోవచ్చును. బంధుమిత్రులను కలుసుకుంటారు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటె సాయంత్రం బాగా ఉంటుంది.

మహేష్.

లేఖలు

శతజయంత్యుత్సవ సంఘాలు: విమర్శ: లంకు జవాబు

అయ్యా!

తే 20—6—1965 నాటి "ఆంధ్ర పత్రిక"లో శ్రీ డి. రామారావు అనుపేరుతో శత జయంత్యుత్సవాలను గూర్చి ప్రకటించబడిన లేఖను మేము చదివినాము. మేము అనంట సాంఖ్యయన శర్మగారి శత జయంత్యుత్సవ సంఘములోను, మాలో ఇద్దరము పాసుగంటి శత జయంతి సంఘంలోను సభ్యులమై నందువలన, ఆ లేఖ ప్రజలలో కలిగించే దురూహలను తొలగించ గలమనే నమ్మకముతో ఈ లేఖను వ్రాస్తున్నాము.

ఇట్టి శతజయంత్యుత్సవాలు జరపడానికి ప్రత్యేక సంఘాలను నియమించడం మంచిదా? ఇదివరకే ఉన్న కొన్ని సంఘాలకు ఈ పని అప్పగించడం మంచిదా? అనే విషయం ఈ మధ్య ప్రభుత్వం వారు నియమించిన సంఘాల ప్రత్యేక కార్యనిర్వహణ దక్షత మొదలగు హంశములతో నిమిత్తం లేని— ప్రభుత్వ విధాన దృక్పథాలకు సంబంధించిన విశాలసమస్య. ఆ విషయమై వాద ప్రతివాదాలు తావు ఉండవచ్చు. ఐతే, మా అభిప్రాయం ప్రకారం ప్రత్యేక సంఘాలను నియమించడమే సమంజసము. మా అభిప్రాయానికి అనేక కారణాలు ఉన్నవి. వాటిలో ప్రధానమైనది ఇక్కడ సూచిస్తున్నాము. ఎవరి శతజయంత్యుత్సవం జరపబడునో వారితో పరిచయమున్న వారిని, వారి రచనలతో ప్రత్యేక సంబంధమున్న వారిని, వారి జన్మ నివాస ప్రాంతములో ఉంటూ ఆ విషయమై అధికోత్సాహం చూపగలవారిని ఇంకా ఇతర కారణాలవల్ల ఆ శత జయంత్యుత్సవాలు జరపడానికి ప్రత్యేకత కలవారిని అట్టి సంఘాలలో సభ్యులనా నియమించడానికి సావకాశమున్నది. వారిలో చాలావరకు తమతమ ప్రాంతాలలోని ప్రజలతో సంబంధం కలవారై యుండడం వలన స్థానికంగా ఉత్సాహం కలిగించడానికి సావకాశం ఉంటుంది. ఐనా, ఈ సందర్భంలో ఇంతకంటె ఎక్కువగా వాదోపవాదాలకు దిగవలసిన అవశ్యకతలేదు. ఈ విషయం ఏ ఒకరిద్దరి అభిప్రాయాన్ని బట్టి కాని అభిప్రాయ [illegible

అరబ్ రిపబ్లిక్ చే అణ్వస్త్రాల తయారీ

అమెరికా ఒత్తిడి తృణీకారం

కయిరో, జులై 23:

అణ్వస్త్రాలను ఉత్పత్తి జేయరాదని, సాయుధబలాల శక్తిని పెంచరాదని అమెరికా చేస్తున్న ఒత్తిడిని అరబ్ రిపబ్లిక్ పూర్తిగా తిరస్కరించిందని అధ్యక్షుడు నాసర్ నిన్న ప్రకటించారు.

ఈజిప్టు విప్లవం 13వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటయిన సభలో శ్రీ నాసర్ ప్రసంగిస్తూ, ఎనిమిదికోట్ల పౌండులకు గాని, 30 కోట్ల పౌండులకు గాని లేదా అంతకంటే ఎక్కువ మొత్తానికి గాని అమ్ముడు పోవడానికి అరబ్ రిపబ్లిక్ సిద్ధంగా లేదని స్పష్టం చేశారు.

ఆహార ధాన్యాల విషయంలో అమెరికా నహాయం నిలిచిపోయిన ఫలితంగా తాము కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తున్నదని, అయితే వాటిని తాము అధిగమించగలమని ఆయన చెప్పారు.

ఎమెన్‌పై ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించుకొనడానికి అరబ్ రిపబ్లిక్, సౌదీ అరేబియాలమధ్య ప్రస్తుతంమంతనాలు జరుగుతున్నాయని, ఒప్పందం కుదిరితే అరు మాసాల లోగా ఎమెన్‌నుంచి ఉపసంహరించుకొనడానికి అరబ్ రిపబ్లిక్ సంకల్పించినదని ఆయన తెలియజేశారు.

తాము శాంతిని వాంఛిస్తున్నామని, వారు కూడా శాంతిని కోరితే అందుకు తాము సిద్ధమని, పరిష్కారం కుదరక పోయినట్లయితే సౌదీ అరేబియాతో సంఘర్షణకు దారి తీసే పరిస్థితి ఏర్పడ గలదని ఆయన అన్నారు.

—o:o—

డిసెంబర్ 16న కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

బెంగుళూరు, జూలై 23 : భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలు డిసెంబర్ 16వ తేదీన జరుగుతాయి.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ ఆమోదించింది.

1965 సంవత్సరం తాలూకు, ప్రాథమిక, క్రియాశీల సభ్యుల జాబితాలను ఆగస్టు 17వ తేదీన తొలిసారిగా ప్రచురించడంతో కార్యక్రమం ప్రారంభ మవుతుంది. ఇది దాదాపు నాలుగు నెలల పాటు అమలు జరుగుతుంది.

కార్యవర్గం ఆమోదించిన కార్యక్రమం వివరాలివి : (1) క్రింది స్థాయి కాంగ్రెస్ సంఘాలే 1965 సంవత్సరం (1—1—65 నుంచి 30—6—65 వరకు) తాలూకా ప్రాథమిక క్రియాశీల సభ్యుల జాబితాల తొలి ప్రచురణ— ఆగస్టు 17.

(2) జిల్లా తనిఖీ సంఘాలకు అభ్యంతరాలను, వివాదాలను సెప్టెంబర్ ఒకటవ తేదీన తెలుపుకో వలసి ఉంది.

(3) సెప్టెంబర్—17వ తేదీన జిల్లా తనిఖీ సంఘాలు నిర్ణయాలను తీసుకొంటాయి.

(4) ప్రదేశ్ తనిఖీ సంఘాలను ముందు అప్పీళ్లను అక్టోబర్ ఒకటవ తేదీన చేసుకో వలసి ఉంది.

(5) ప్రదేశ్ తనిఖీ సంఘాలు అక్టోబర్ 16వ తేదీన నిర్ణయాలు తీసుకొంటాయి.

(6) నవంబర్ అయిదవ తేదీన జాబితాల తుది ప్రచురణ జరుగుతుంది.

(7) కాంగ్రెస్‌లోని ప్రాథమిక సభ్యులు బ్లాకు స్థాయి కాంగ్రెస్ సంఘాల సభ్యులను నవంబర్ 10వ తేదీన ఎన్నుకొంటారు.

(8) బ్లాకు స్థాయి కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కోశాధికారిని ఎన్నిక నవంబర్ 15వ తేదీన జరుగుతుంది.

(9) బ్లాకులోని క్రియాశీల సభ్యులు డి. సి. సి. సభ్యులను నవంబర్ 20వ తేదీన ఎన్నుకొంటారు.

(10) ప్రతి విభుల నియోజక వర్గాలలోని క్రియాశీల సభ్యులు నవంబర్ 26వ తేదీన పి. సి. సి. సభ్యులను ఎన్నుకొంటారు.

(11) డి. సి. సి. కార్యవర్గం ఎన్నిక డిసెంబర్ ఆరున జరుగుతుంది.

(12) పి. సి. సి. కార్యవర్గం డిసెంబర్ 16న ఎన్నుకొంటారు.

(13) ఎ. ఐ. సి. సి. సభ్యులను డిసెంబర్ 16న ఎన్నుకొంటారు.

(14) కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక కూడా డిసెంబర్ 16న జరుగుతుంది.

బీహార్ శాసన సభ వాయిదాకు అసమ్మతి

పాట్నా, జూలై 23 : రాష్ట్ర శాసన సభను జులై 22 నుంచి 27 వరకు వాయిదా వేసినందుకు అసమ్మతి సూచకంగా తాను శాసనసభ ఆవరణ ముందు బైఠాయించదలచినట్లు, శాసన సభలోని పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ భోలాప్రసాద్‌సింగ్ నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. రేపు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1వరకూ, తిరిగి 26, 27 తేదీలలో ఉదయం 11 నుంచి సాయంకాలం 5 వరకూ లిప్త్వేస్తానని ఆయన అన్నారు.

శాసన సభను ఇలా వాయిదా వేయడంవల్ల ప్రభుత్వానికి 50వేల దండుగని, వాయిదా వేయడానికి ఏదైన కారణం కూడా లేదని శ్రీ సింగ్ వివరించారు.

విల్సన్, హ్యూమ్‌ల వాగ్యుద్ధం

వియత్నాం శాంతి సాధన కృషికై

లండన్, జూలై 23 : వియత్నాం విషయమై ఏర్పాటు చేయబడిన శాంతిసాధన బృందాలను గురించి కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్‌కు, ప్రధాని విల్సన్‌కు మధ్య నిన్న పార్లమెంటులో వాగ్యుద్ధం జరిగింది.

ప్రతిపక్ష (కన్సర్వేటివ్) నాయకత్వానికి రాజీనామా ఇవ్వడానికి కొందిసేపు ముందుగా సర్‌అలెక్ మాట్లాడుతూ కామన్వెల్త్ దవుత్య బృందం మంతనాలు జరపడమనేది బయట నుంచి వచ్చిన అవకాశంగా తాను భావిస్తున్నానని, అయితే జేన్ హానోయ్ యాత్ర జరపడం మూర్ఖత్వమని ఆయన అన్నారు.

దానిపై శ్రీ విల్సన్ మాట్లాడుతూ శాంతిని సాధించడంలో తోడ్పడడం, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడం ప్రతిపక్ష నాయకుని బాధ్యత అని, కాని సర్ అలెక్ అలా వ్యవహరించడం లేదని చెప్పారు.

సర్ హ్యూమ్—"మీరు కొన్ని సమయాలలోనైనా ప్రధానమంత్రిగా వ్యవహరించగలరని ఆశిస్తున్నాను."

విల్సన్ కృషి : జాన్సన్ జోహార్లు

వాషింగ్టన్ 23 : వియత్నాం పోరాటాన్ని పరిష్కరించడానికి బ్రిటిష్ ప్రధాని శ్రీహెరాల్డ్ విల్సన్ చేస్తున్న కృషికి అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ తన జోహార్లను అర్పించారు.

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ పాట్రిక్ డీన్ బ్రిటిష్ మాగ్నకార్టాకు సంబంధించినప్పుడు కొన్ని తనకు బహూకరించి నప్పుడు శ్రీ జాన్సన్ శ్రీ విల్సన్ కృషిని ప్రశంసించారు.

ప్రతిపక్ష నాయకత్వానికి హ్యూమ్ రాజీనామా

వచ్చే మంగళవారం కొత్త నాయకుని ఎన్నిక

లండన్, జూలై 23 : బ్రిటిష్ పార్లమెంటులో ప్రతిపక్షమైన కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వానికి రాజీనామాచేసినట్లు సర్ అలెక్‌డగ్లస్‌హ్యూమ్ నిన్నరాత్రి ప్రకటించారు.

వచ్చే మంగళవారమునాడు పార్టీ నూతన నాయకుల ఎన్నిక జరిగేవరకు ఆయన ఆ పదవిలో ఉంటారు.

హఠాత్తుగా తాను గైకొన్ననిర్ణయంగురించి పార్లమెంటులోని తమ పార్టీ ప్రముఖ సభ్యులతోకూడిన "1922 సంఘానికి" నిన్న సర్‌హ్యూమ్ తెలియజేశారు.

కామన్స్‌సభలో సభ్యుడుగా ఆయన కొనసాగిస్తారు.

గత వారాంతంలోనే సర్‌హ్యూమ్ రాజీనామా చేయాలని నిర్ణయించుకొన్నారనీ, నిన్ననే పార్టీ అధ్యక్షునికి తెలిపారనీ, అభిజ్ఞవర్గానికి చెందిన వారొకరు అన్నారు.

దేశముల సంపదల వృద్ధికే తీవ్ర కృషి

యువజనులకు శ్రీ కామరాజ్ ఉద్బోధ

బెంగుళూరు, జూలై 23 :

దేశాన్ని సంపన్నంగాను, బలవత్తరంగాను రూపొందించడానికి కష్టపడి పనిచేయవలసిందని యువజనులకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడి ఉద్బోధించారు.

నేడు ఉదయం ఇక్కడ మైసూరు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ, భారతదేశం బలవత్తరం, సంఘటితమై లేనే విదేశీ దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కోగలుగుతుందని శ్రీ కామరాజ్ అన్నారు.

కేంద్ర సమాచార, ప్రసారణశాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ సభకు అధ్యక్షత వహించారు. కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు. వ్యర్థ ఉన్మాదానికి ఆకర్షణకు లోను కావలదని శ్రీ కామరాజ్ యువజనులకు హెచ్చరిక చేశారు. ఆయన ఇంకా ఇలా అన్నారు : మహత్తర ఆదర్శాల సాధన, కష్టపడి పనిచేయడం, తమకు ప్రేమపాత్ర మైన ఆశయాలకై త్యాగాలకు కష్ట నష్టాలకు సిద్ధపడటంద్వారానే సాధ్యపడుతుంది. మైసూరు రాష్ట్ర యువజనులు దేశమంతటికీ ఆదర్శ ప్రాయులు కాగలరని ఆశిస్తున్నాను".

శ్రీమతి ఇందిరాగాంధి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : "యువజన కాంగ్రెసు ఉద్యమం 13 సంవత్సరాల క్రితం ప్రారంభమైనా, ఇంతవరకు తగినంతగా అభివృద్ధి చెందలేదు. అది సవ్యంగా పెంపొంది ఉంటే, ప్రజలకు కాంగ్రెసుసంస్థకు మధ్యగల అఖాతానికి వారధిగా ఉపయోగపడి ఉండేది.

గత వైఫల్యాల గుణపాఠాన్ని నేర్చుకొని ఉద్యమానికి నూతన లక్ష్య ప్రయోజనాలను సమకూర్చటానికి ఈ సభ కృషిచేయాలి.

యువజనోద్యమం ఉన్నతాశయాలను అవగాహన చేసుకోవాలి. అది లేకపోతే ఉత్సాహంలో కృషిచేయడం సాధ్యపడదు.

దేశంలో నేడు రాజకీయంగా స్వతంత్రంగా ఉన్నది. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించవలసి ఉన్నది. అది లేకపోతే రాజకీయ స్వేచ్ఛకు సైతం ముప్పు కలగవచ్చు. జాతీయ స్వేచ్ఛను సుస్థిరం చేసి పరిరక్షించడంలో యువజనులు అగ్రగాములు కావాలి.

రాష్ట్రంలో యువజనోద్యమం అత్యంత ప్రయోజనకరంగా కృషిచేయడానికి తగు మార్గాలను రూపొందించే నిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందని, ఈ విధానాన్ని దేశమంతటా ఉన్న యువజనోద్యమం అనుసరించగలదనీ ఆమె అన్నారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇలా అన్నారు : యువజన కాంగ్రెసు ఉద్యమం కార్యకలాపాలు కేవలము రాజకీయరంగానికి పరిమితం కారాదు. దేశాన్ని సంపన్నం పటిష్టం చేయాలనుకొంటే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులు పెంపుదలకు కృషిచేయాలి. ఈ రంగంలో యువజన కాంగ్రెస్ దేశానికి సేవచేయగలదు.

అఖిలభారత యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీపూరన్‌సింగ్ ఆజాద్, మైసూరు రాష్ట్ర సంవత్సరాలలో బలపడినట్లు కాగలదనే ఆశాభావం ప్రకటించారు.

రైల్వే శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈనెల 22 వ తేదీన సికింద్రాబాద్‌లో దక్షిణ కేంద్ర రైల్వే సిండికేట్ కార్యాలయ భవనానికు శంకుస్థాపన చేసినప్పటి ఫొటో. ఇందులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని, శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డిని, కేంద్ర రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్ గార్గ్‌ను కూడా ఇందులో చూడవచ్చు.

వర్ధమాన దేశాలకు సులభపద్ధతి ఋణాలు

వడ్డీరేటు తగ్గించి గడువు పెంచే విషయమై 21 సహాయక దేశాల సమాలోచనలు

పారిస్, జూలై 23 :

ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలోని వర్ధమాన దేశాలకు తేలిక షరతులపై ఋణాలను మంజూరుచేసే విషయంపై 21 దేశాల ఆర్థిక సహకారం, అభివృద్ధి వ్యవహారాల సంస్థ నిన్న ఇక్కడి చర్చలు ప్రారంభించింది.

నిన్న ఈ సమావేశంలో బ్రిటన్ విదేశాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి బార్బరా కాజిల్, జపాన్ విదేశాంగ మంత్రి ఎట్సూసాబురోపినా, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డేవిడ్ బెల్ తదితర సంపన్న దేశాల ప్రతినిధులు హాజరైనారు.

25 సంవత్సరాల గడువు ఆపై ఏడేండ్ల, అదనపు వ్యవధి, 3 శాతం వడ్డీపై ఋణాలను మంజూరు చేసే విధంగా షరతులను రూపొందించవలసిందని కోరే ముసాయిదా తీర్మానంపై సమావేశం చర్చ ప్రారంభించింది.

వర్ధమాన దేశాలకు చేసే సహాయంలో 90 శాతం వరకు భరిస్తున్న రాజ్యాలకు ఈ తీర్మానం పై విధంగా విజ్ఞప్తి చేసింది.

వర్ధమాన దేశాలలో సరీ పేదవాటికి వడ్డీలేని ఋణాలను మంజూరు చేయాలని సంకల్పించినట్లు బ్రిటన్ ఇటీవల ప్రకటించింది. మితిమీరిపోతున్న ఋణభారం సమస్యను పరిష్కరించుకోవడంలో ఆ దేశాలకు ఈ విధంగా సహాయం చేయాలని బ్రిటన్ సంకల్పించింది.

ఇంతవరకు కఠినమైన షరతులపైనే ఋణ సహాయం చేస్తూ వచ్చిన జపాన్, పశ్చిమ జర్మనీ, ఇటలీ మొదలైన దేశాలు వడ్డీ రేటును 5.7 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గించడానికి విముఖంగా ఉన్నాయి.

37 వర్ధమాన దేశాల ఋణభారం 1955లో 700 కోట్ల డాలర్లు కాగా, 1963 సంవత్సరాంతానికి అది 2150 కోట్ల డాలర్లకు పెరిగింది. ఈ ఋణభారాన్ని తగ్గించడానికి ఈ సమావేశం యత్నిస్తుంది.

రాష్ట్ర వార్తలు

పశుగణాభివృద్ధి కేంద్రాల స్థాపన లక్ష్యం

వీరపనేనిగూడెం సభలో శ్రీ తోట రామస్వామి వివరణ

విజయవాడ, జూలై 21: పాల ఉత్పత్తి 30 శాతం పెంచడమే విస్తృత పశుగణాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడంలో లక్ష్యమని రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ టి. రామస్వామి అన్నారు. ఇక్కడకు 21 మైళ్లలో గల వీరపనేనిగూడెంలో గత 11 వ తేదీన ప్రాంతీయ పశువుల అభివృద్ధి ఉప కేంద్రం, పాలసేకరణ కేంద్ర నూతన భవనానికి శ్రీ రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

11 వేల రూపాయల వ్యయంతో ఆ భవనం నిర్మించారు. శ్రీరామ స్వామి మాట్లాడుతూ, సమగ్ర పాలసరళి పథకం కింద రైతులు ఉత్పత్తి చేసిన పాలకు మార్కెట్ సౌకర్యాలు కల్పించడం పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఉద్దేశమని వివరించారు. పశువుల కొనుగోలుకు ప్రభుత్వం కలుగజేసిన సౌకర్యాలను వినియోగించుకోవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ లండ్‌అలీ ఖాన్, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. కృష్ణారావు, గన్నవరం పంచాయితీ సమితి అధ్యక్షుడు డా. సి. ఎల్. రాయుడు, శాసన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం, శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ మంటా కృష్ణమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు. పంచాయితీతరపున శ్రీ కె. రామిరెడ్డి మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

పశుగణాభివృద్ధి శాఖ ప్రచారాధికారి (విజయవాడ) డా. వి. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి మున్సిపల్ సిబ్బంది సహకార సంస్థ

రాజమండ్రి, జూలై 21 : రాజమండ్రి మున్సిపల్ సిబ్బంది సహకార పరపతి సంఘము వార్షిక సర్వసభ్య సమావేశము, ఇటీవల జరిగింది. జమాఖర్చుల లెక్కలు వగైరాలు ఆమోదింపబడిన తర్వాత, పాలకవర్గ ఎన్నికకు శ్రీ కాకరాల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ చెరుకువాడ వెంకటేశ్వరరావు, శ్రీ కావూరి సూర్యప్రకాశరావు తిరిగి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైనారు. సర్వశ్రీ గరగపాటురాజు, కె. రాజు, కోళ్ల నాగరాజు, ముత్యాల చినవల్లపల్లి, మీసాల సింహాచలంగార్లు పాలకమండలి సభ్యులుగా ఎన్నికైనారు. (స్వ. వి.)

గుడివాడ కవిరాజ్ విహార్

గుడివాడ, జూలై 20: ఈ పట్టణంలో కవిరాజ విహార్ నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు : త్రిపురనేని శివప్రసాదరావు.

ఉపాధ్యక్షులు : శ్రీ లింగం వీరభద్రయ్య చౌదరి, సూర్యదేవర రామచంద్రరావు, కోశాధికారి : డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు, కార్యదర్శులు : శ్రీయుతులు యర్రాజ మాధవాచార్యులు, వెంపరాల చిన్న రామస్వామి, సూరవనేని వేణుగోపాలరావు, కార్యవర్గ సభ్యులు : శ్రీయుతులు సూరవనేని శోభనరావు, బోయిన అయ్యప్ప, శ్రీ రాచి శోభనాద్రి చౌదరి, శ్రీ ముప్పలూరి వీరవెంకట బ్రహ్మానందం, శ్రీ బి. వి. పరసింహారావు. (స్వ.వి.)

మైపగ్రామంలో అగ్నిప్రమాదం

మైప, జూలై 15 : భీమవరం తాలూకా మైప గ్రామంలో 10 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు 50 ఇండ్లు దగ్ధమయ్యాయి. ప్రాణనష్టం ఏమీ సంభవించలేదు. స్త్రీపురుషులు నిరాధారులై బయటకు వచ్చివేశారు.

గోవా సమస్యపై శాస్త్రి, కామరాజ్ చర్చలు

బెంగుళూర్, జులై 23 : గోవా ముఖ్యమంత్రితో ఆ ప్రాంత భవిష్యత్తుగురించి ప్రధాని శ్రీ శాస్త్రి జరిపిన చర్చలు కేవలం ప్రభుత్వ స్థాయిలోనివి మాత్రమేనని, ఆ సమస్యపై తుది నిర్ణయం గైకొనేముందు కేంద్రపార్లమెంటరీ బోర్డు పరిశీలించగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడి ప్రకటించారు.

గోవా సమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఇంతవరకు తుది నిర్ణయం గైకొనలేదని శ్రీ కామరాజ్ వివరించారు. శ్రీ కామరాజ్ నిన్న రాత్రి ప్రధాన మంత్రిని కలుసుకోక ముందు పై విధంగా ప్రకటించారు.

శ్రీ శాస్త్రితో శ్రీ కామరాజ్ నిన్న అరగంటసేపు చర్చించిన అనంతరం ఒక ప్రకటన చేస్తూ, గోవా సమస్యపై కేంద్ర పార్లమెంటరీ బోర్డు చర్చకు తేదీ నిర్ణయించే విషయంపై శ్రీ శాస్త్రితోనూ, తదితర సభ్యులతోనూ సమాలోచనలు కొనసాగించ గలనని అన్నారు.

గోవా ముఖ్యమంత్రితో తాను ఢిల్లీలో జరిపిన చర్చల గురించి, గోవా భవిష్యత్తు సమస్య పరిష్కారానికై ఆ ప్రాంతంలో మధ్యంతర ఎన్నికలు జరిపేందుకు గల అవకాశాలను గురించి శ్రీ కామరాజుకు ప్రధాని శ్రీ శాస్త్రి వివరించారు.

తెల్ల వెంట్రుకలుండవు

పెరగడం మాకు ఇష్టంలేదు. కానీ "మా కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వానిని నల్లగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపునిస్తాయని పేరుచెందును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

పండిత శ్రీ గోపాలాచార్యులవారి
శ్రీనామామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 30

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 × 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes), 23rd August, 1965 (6th September, 1965 for applicants from abroad).

Posts at S. Nos. 1, 3, 4 and twelve posts at S. No. 9 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 5, 7 and 8 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2, 6, 10 and twelve posts at S. No. 9 temporary but likely to continue. Post at S. No. 11 temporary.

Post at S. No. 5 reserved for Scheduled Castes/Scheduled Tribes; Posts at S. Nos. 1, 3 and 4 and six posts at S. No. 9 reserved for Scheduled Castes; Three posts at S. No. 9 reserved for Scheduled Tribes. If such suitable candidates available otherwise treated as unreserved.

1. ONE DIRECTOR, COMMERCIAL PUBLICITY, MINISTRY OF COMMERCE. Pay Rs. 1300—60—1600—100—1800. Age 45 years and below. Qualifications essential (i) Master's or equivalent Degree in Economics or Commerce of a recognised University. (ii) About seven years' experience of journalism and/or publicity under Government or in a newspaper/news agency or commercial concern of standing.

2. ONE TRAINING ADVISER, INDIA AID MISSION, NEPAL, MINISTRY OF EXTERNAL AFFAIRS. Pay Rs. 1000—50—1500. Age 45 years and below. Qualifications essential (i) Master's Degree preferably in Economics, Commerce or Business Management from a recognised University or equivalent qualification. *OR* Degree in Engineering, preferably in Industrial Engineering from a recognised University. (ii) About ten years' experience, in a responsible capacity, in the field of Industrial Management and Training or in teaching Business Management and/or Industrial Organisation in a University/College.

3. ONE SHIPPING MASTER, CALCUTTA, MINISTRY OF TRANSPORT. Pay Rs. 1100—50—1300. Age 45 years and below. Qualifications essential (i) Degree of a recognised University. (ii) At least seven years' experience, in a responsible capacity, in a Government or non-Government organisation of repute.

4. ONE INFORMATION ASSISTANT, PLANNING COMMISSION. Pay Rs. 370—20—450—EB—25—575. Age 30 years and below. Qualifications essential (i) Degree of a recognised University or equivalent, with proficiency in English. (ii) About two years' journalistic experience in an English newspaper or news agency of standing or similar experience in a Government department. *OR* (i) Master's Degree of a recognised University or equivalent. (ii) Experience of conducting economic investigation and/or research. (iii) Some journalistic experience.

5. ONE SENIOR SUPERVISOR, ELECTRONIC COMPUTOR UNIT, PROGRAMME EVALUATION ORGANISATION, PLANNING COMMISSION. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential (i) Degree, with Statistics or Mathematics as a subject, of a recognised University or equivalent. (ii) About four years' experience of operating Accounting Machine, Collator and Sorter, and Reproducer. (iii) Adequate experience in finalising coding instructions and card design.

6. TWO ASSISTANT COMMANDANTS, ARMED POLICE, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 300—30—510—EB—30—750—EB—30—900 (plus special pay of Rs. 75 p.m.). Age between 21 and 35 years. Qualifications essential (i) Degree of a recognised University. (ii) Knowledge of Bengali.

7. ONE TECHNICAL OFFICER, MINISTRY OF HOME AFFAIRS. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential: Degree in Telecommunication Engineering or in Electrical Engineering with Telecommunication Engineering as a special subject, of a recognised University or equivalent. *OR* M.Sc. (Tech.) or M.Sc. with Wireless/Electronic/Radio Physics as a special subject or equivalent.

8. ONE ASSISTANT DIRECTOR (GRADE I) (LEATHER), IN THE SMALL SCALE INDUSTRIES ORGANISATION, MINISTRY OF INDUSTRY AND SUPPLY (DEPARTMENT OF INDUSTRY). Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree in Leather/Footwear Technology from a recognised University/Institution or equivalent. (ii) About three years' experience in a responsible capacity in a technical organisation or Industrial concern of repute in the manufacture of Leather goods and Footwear.

9. TWENTY-FOUR SCIENTIFIC ASSISTANTS (PHYSICAL)—(a) EIGHT IN MECHANICAL ENGINEERING GROUP; (b) SEVEN IN ELECTRICAL DIVISION; (c) THREE IN CIVIL ENINEERING GROUP OF LABORATORIES; (d) FIVE IN NON-DESTRUCTIVE TESTING DIVISION; (e) ONE IN TEXTILES, RUBBER AND PLASTIC GROUP OF LABORATORIES, NATIONAL TEST HOUSE, CALCUTTA/BOMBAY, DIRECTORATE GENERAL OF SUPPLIES AND DISPOSALS. Candidates desiring to be considered for more than one category of posts should submit separate applications for each such category. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: *For posts at category (a)*—A Degree in Mechanical Engineering/Metallurgy or M.Sc. Degree in Pure or Applied Physics with specialised knowledge of Engineering Materials or equivalent. *For posts at category (b)*—M.Sc. Degree in Applied Physics or Degree in Electrical Engineering or M.Sc. Degree in Pure Physics with specialised knowledge of advanced Electrical Measurements or equivalent. *For posts at category (c)*—A degree in Civil Engineering or M.Sc. Degree in Pure or Applied Physics or M.Sc. in Applied Chemistry with specialised knowledge of Engineering Materials or equivalent. *For posts at category (d)*—(i) for three posts: M.Sc. Degree in Pure or Applied Physics. (ii) for one post: A degree or its equivalent in Electrical Engineering. (iii) for one post: A degree or its equivalent in Mechanical Engineering. *For post at category (e)*—Degree in Textile Technology or M.Sc. Degree in Pure/Applied Physics or Applied Chemistry with specialised knowledge of Textiles, Rubber and Plastics etc. or equivalent.

10. THREE SENIOR RESEARCH ASSISTANTS, HORTICULTURE DIVISION, INDIAN AGRICULTURAL RESEARCH INSTITUTE. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: M.Sc. or Associate IARI in Horticulture with specialisation in Vegetable Breeding or M.Sc. in Botany with Plant Breeding and Genetics as a major subject.

11. ONE SENIOR RESEARCH ASSISTANT (PATHOLOGY), SUGARCANE BREEDING INSTITUTE, COIMBATORE. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: M.Sc. Degree in Botany or Agricultural Botany or Agriculture with specialisation in Plant Pathology from a recognised University or equivalent.

DA X (17)/65

వొళ్లునొప్పినుంచి రూఢియైన నివారణ, పొందండి

అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని బొపర యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అసమాన పదార్థముల కూడిక గలదు.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన పరమము విగుపును పరిహరించును.
- అనాసిన్ జలుబులు మరియు ఇన్‌ఫ్లుయంజా వల్ల కలిగే జ్వరమును తగ్గించును.
- అనాసిన్ తరుచుగా వొప్పిని అనుసరించే అలసటను నీరసమును తొలగించును.

అనాసిన్

చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

Registered User: GEOFFREY MANNERS & CO. LTD. 3 బిళ్లలు 13 న.పై. మాత్రమే

TEL 888

ఫ్రాన్సుపై అమెరికా క్షమాపణ: గూఢచారి విమానం ఫొటోల ఉదంతంపై

పారిస్, జూలై 23:

ఫ్రాన్సుకు చెందిన రహస్య అణ్వస్త్రోత్పత్తి కేంద్రంపైగా విహరిస్తూ తమ గూఢచారి విమానం ఫొటోలు తీసిన ఉదంతాన్ని పురస్కరించుకొని అమెరికా ఫ్రెంచి ప్రభుత్వానికి క్షమాపణ చెప్పుకొన్నది.

అమెరికా రాయబార కార్యాలయాధిపతి రాబర్ట్ మక్‌బ్రైడ్ ఫ్రెంచి విదేశాంగశాఖ కార్యాలయానికి నిన్నటి రోజున వెళ్లి తమ ప్రభుత్వం తరపున క్షమాపణ చెప్పుకున్నారు. అభ్యాసాత్మక ప్రయాణంచేస్తున్న ఆ విమానం పొరపాటున ఈ అతిక్రమణ జరిపిందని ఆ దవుత్య అధికారి సంజాయిషీ చెప్పుకున్నారు.

ఇట్టి అతిక్రమణలు ఇకపై జరగకుండ కట్టుదిట్టాలు చేసినట్లుకూడా ఆయన తెలిపారు. ఈ వ్యవహారాన్ని ఇంతటితో ముగించినట్లు ఫ్రెంచి ప్రభుత్వం ఆ అధికారికి తెలిపింది.

అమెరికాకు చెందిన "ఆర్.ఎఫ్—101" అనే రకం గూఢచారి విమానం నిషిద్ధ ప్రాంతమైన ఫ్రెంచి అణ్వస్త్ర పరిశోధనా కేంద్రం మీదుగా విహరించి, 175 ఫొటోలు తీసింది. ఫ్రెంచ్ అభ్యంతరము తెలిపిన మీమట ఆ ఫొటోలను ఫ్రెంచి ప్రభుత్వానికి అప్పగించారు. దవుత్యరీత్యాకూడా అమెరికాకు ఫ్రెంచ్ విరసన తెలిపింది.

ఆ విరసనను పురస్కరించుకొని అమెరికన్ రాయబారోద్యోగి ఫ్రెంచి విదేశాంగశాఖ రాజకీయ విభాగం ప్రధానాధికారి వాల్టెర్ లూపెట్‌ను నిన్న కలుసుకుని క్షమాపణ చెప్పుకున్నారు.

రాష్ట్రంలో పంటల పరిస్థితి సంతృప్తికరం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్ వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22: రాష్ట్రంలో పంటల పరిస్థితి మొత్తంమీద సంతృప్తికరంగా వున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ప్రకృతి వైపరీత్యాలు వున్నట్లు జిల్లాల నుంచి ఏమీ సమాచారం రాలేదని ఆయన అన్నారు.

జిల్లా అధికారులనుంచి అందిన నివేదికల ప్రకారం ముఖ్యంగా రాయలసీమలో వర్షపాతం సమృద్ధిగాలేదని, తత్ఫలితంగా చెరువులు, కాల్వలకు నీటివరఫరా జరగలేదని శ్రీ అనంతరామన్ చెప్పారు. అయితే ఈనెలలో ఇంతవరకు కురిసిన భారీవర్షాలవల్ల వాట్లు పోసేందుకు నీటివరఫరా సమృద్ధిగా వుండని ఆయన తెల్పారు.

వ్యవసాయపు పనులు ప్రారంభమయినవని, కతుగ్రామంకొరత లేదని ప్రధాన కార్యదర్శి వివరించారు.

పెద్ద, చిన్న చెరువులకు నీటివరఫరా సమృద్ధిగా వుందని, డెల్టాజిల్లాలలోని పశ్చిమ ప్రాంతాలలో వాట్లువేయడం ప్రారంభమయిందని శ్రీ అనంతరామన్ తెలియజేశారు. అయితే కోస్తాజిల్లాలలోని కొన్ని పెట్టప్రాంతాలలో ఇంకా కొన్ని చెరువులకు నీటివరఫరా సమృద్ధిగాలేదు.

మొత్తంమీద రాష్ట్రమంతటా పంటల పరిస్థితి సుముఖంగా వుందని, ప్రకృతివైపరీత్యాలను గురించి భోగట్టా ఏమీ రాలేదని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

రాష్ట్రంలో నిన్న 62 మిల్లీమీటర్ల వర్షం కురిసినదున మరికొన్ని ప్రాంతాలలో కూడా పరిస్థితి మెరుగుపడగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.



జాతీయ ఉత్పత్తి మండలి సమావేశం ఈ నెల 17 న న్యూఢిల్లీలో జరిగింది. ప్రధాని శ్రీ శాస్త్రి అధ్యక్షత వహించారు

25 వేల సభ్యత్వ ఫారాల పట్టి

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి చర్య

భోపాల్, జూలై 22: మధ్యప్రదేశ్, సత్నా జిల్లాలోని ప్రదేశ్ కాంగ్రెస్ నియోజక వర్గాలకు చెందిన సుమారు 25 వేల సభ్యత్వ దరఖాస్తు ఫారాలను, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి మొన్న పట్టుకుపోయి చేశారని, ప్రదేశ్ కాంగ్రెస్ వర్గాల వారు చెప్పారు.

ఈ సభ్యత్వ దరఖాస్తులలో పెక్కింటిని మంత్రులు శ్రీ గోవింద నారాయణ్ సింగ్, శ్రీ గుల్షార్ అహమద్, దాఖలు చేశారని తెలుస్తున్నది.

తప్పు ఎంట్రీలకు వీలుగా సభ్యత్వ దరఖాస్తులలో పెక్కింటిని ఖాళీ వదిలి వేశారని, స్థానిక కాంగ్రెస్ వాదులు ఫిర్యాదు చేసినందువల్ల ఈ చర్య గైకొన్నట్లు కాంగ్రెస్ వర్గాల వారు చెప్పారు.

పల్నా జిల్లా కాంగ్రెస్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ రామ్‌స్వరూప్ శర్మ, ప్రదేశ్ కాంగ్రెస్‌కు సభ్యత్వ దరఖాస్తుల విషయం వివరించటానికి నిన్న ఇక్కడకు వచ్చారు. సభ్యత్వ దరఖాస్తులలో అవకతవకలు లేవనే తాము భావిస్తున్నామని ఆయన పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

సత్వర ఫలితాలనిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత

—ప్రణాళిక సంఘం సూచన

న్యూఢిల్లీ, జూలై 23:

నాల్గవ ప్రణాళికలో వెంటనే ఫలితాలను చేకూర్చే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని శాస్త్ర పరిశోధన వ్యవహారాలకు సంబంధించిన బృందానికి ప్రణాళికాసంఘం సూచించినట్లు తెలుస్తోంది.

శాస్త్ర పరిశోధనకు పరిమిత విధులే లభ్యం కావచ్చునని, అందువల్ల ప్రస్తుతం ఉన్న లేబొరేటరీలను విస్తృతం చేయకుండా కృషి చేయాలని ప్రణాళికాసంఘం తెలియజేసింది.

ఆర్థికాభివృద్ధి, రక్షణ పాటవ విషయాలకు సంబంధించిన లేబొరేటరీలకు మాత్రమే ఎక్కువ మొత్తాలను కేటాయించేందుకు ప్రణాళికా సంఘం అంగీకరించవచ్చు.

నాల్గవ ప్రణాళికకు ఇచ్చే సిఫార్సులకు తుది రూపం ఇవ్వడానికిగాను వేటినుంచి మూడు రోజులపాటు ఈ బృందం సమావేశమవుతుంది.

పరిశోధనా వ్యాపంగాన్ని ప్రాజెక్టులకు అనుగుణంగా రూపొందించాలని, జాతీయ ఆర్థిక పరిస్థితికి ముఖ్యమైన ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఈ బృందం వాక్కి చెప్పినట్లుగా తెలుస్తోంది.

ఆర్థికాభివృద్ధికి, రక్షణ పాటవానికి అవసరమైన వస్తువులను ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నాము. ఈ దిగుమతులను ఆపివేసి, ఆ వస్తువులను దేశంలోనే ఉత్పత్తి చేయాలనికూడా ఈ బృందం కోరింది.

రాష్ట్రం, లేక ప్రాంతీయ స్థాయిలలో బహుళార్థసాధక పరిశోధనా లేబొరేటరీలను నెలకొల్పే ప్రతిపాదనను ఈ బృందం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ అధ్యక్షుని పదవీ కాలపరిమితి

విద్యాలంకార్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 22: కాంగ్రెసు అధ్యక్షుని కాలపరిమితిపై హైదరాబాదులో చేసిన తీర్మానానికి సవరణలుతెచ్చే విషయాన్ని తమవర్గం ప్రతిపాదించబోదని "కాంగ్రెస్ పోరం ఫర్ సోషలిస్టు యాక్షన్" వర్గపు కన్వీనర్ శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ అన్నారు.

తమవర్గంలోని కొన్నివిభాగాలు యీ విషయంపై యథాభావంగా శర్చలు జరిపినప్పుడు శ్రీ కామరాజ్ యింకోడఫా కాంగ్రెసు అధ్యక్షపదవిలో కొనసాగాలనే సభ్యులు అభిప్రాయపడ్డారని ఆయన అన్నారు.

తమవర్గం విధానం స్పష్టంచేస్తూ, శ్రీ విద్యాలంకార్ ఒక ప్రకటన చేశారు. శ్రీ ఎన్. ఎన్. మిశ్రా చేసిన ప్రకటనవలన కాంగ్రెసువర్గాలలో అపోహలు ఏర్పడ్డాయి. శ్రీ మిశ్రా తమవర్గపువ్యక్తికాదు. ఆయన "సోషలిస్టుపోరం" వర్గపు కన్వీనర్. తమ వర్గం కాంగ్రెసుసంస్థలో ఒక భాగంగా పని చేస్తున్నదని శ్రీ విద్యాలంకార్ అన్నారు.

సైగాన్, జూలై 22: వియత్నాంలో అమెరికా రాయబారి పదవికి రాజీనామా చేసిన జనరల్ మాక్స్‌వెల్ టేలర్ వచ్చే వారంలో ఇక్కడ నుంచి వెళ్ళి పోవచ్చునని తెలుస్తున్నది. అయితే ఆయన ఎప్పుడు వెళ్ళేది ఖచ్చితంగా నిర్ణయం కాలేదు.

గ్రీకు రాజకీయ సంక్షోభం:

ఏథెన్స్‌లో పోలీసులు, ప్రదర్శకుల ఘర్షణ

తన ప్రభుత్వం పార్లమెంటు విశ్వాసం పొందగలదని కొత్తప్రధాని ప్రకటన

ఏథెన్స్, జూలై 23: బుధవారంనాడు రాత్రి ఇక్కడ జరిగిన ప్రభుత్వ వ్యతిరేక సంఘర్షణల దరిమిలా, తన ప్రభుత్వంపట్ల విశ్వాసాన్ని వ్యక్తంచేస్తూ, ఒక తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా ఈ నెల 29, 30 తేదీలలో పార్లమెంటును కోరగలమని గ్రీకు కొత్త ప్రధాని జార్జి అథనాసియాడెస్ నోవాస్ నిన్న ప్రకటించారు.

ప్రధాని పదవినుంచి తొలగించబడిన జార్జి పపాండ్రియో అనుకూలురైన 10800 మంది ప్రదర్శకులకు, టక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులకు మొన్నరాత్రి నగర వీధులలో జరిగిన సంఘర్షణలలో ఒక వ్యక్తి మరణించాడని, 114 మంది గాయపడ్డారని అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

ఈ కొట్లాటలో 23 మంది పోలీసులు గాయపడ్డారు. వారిలో 18 మంది పరిస్థితి, ప్రదర్శకులలో 63 మంది పరిస్థితి తీవ్రంగా ఉంది.

ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారమే ఈ ప్రదర్శన జరిగిందో లేదో ఇంకా ఖచ్చితంగా తెలియలేదని పోలీసు ప్రతినిధి చెప్పారు.

ప్రదర్శకులు పార్లమెంటు భవనం దగ్గరకు వెడుతుండగా పోలీసులు వారిని అడ్డగించడంతో సంఘర్షణ ప్రారంభమైనది. వెంటనే సాయుధ శకటాలు ఆ ప్రాంతానికి వచ్చాయి. ప్రదర్శకులు వాటిపై రాళ్ల వర్షాన్ని కురిపించారు. దగ్గరలో ఉన్న చేపల దుకాణాలను, ఒక కారును తగులబెట్టారు. భవనాల కిటికీలను బద్దలుకొట్టారు. కొద్ది క్షణాలలోనే ఆ ప్రాంతమంతా తీవ్ర సంఘర్షణ చెలరేగింది.

పోలీసులు ఈ సందర్భంగా అరెస్టు చేసిన పెక్కుమంది వ్యక్తుల జేబులనిండుగా రాళ్లు కన్పించాయి.

కొట్లాటలో సంభవించిన రక్తపాతానికి నీది బాధ్యత అంటే నీది బాధ్యతని శ్రీ పపాండ్రియో, శ్రీ నోవాస్ పరస్పరం ఆరోపించుకున్నారు.

శ్రీ పపాండ్రియో జరిపించిన దుశ్చర్యల ఫలితంగా ఒక విద్యార్థి దుర్మరణం పాలయినందుకు శ్రీ నోవాస్ తన విచారాన్ని వెలిబుచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోగలమని ఆయన ప్రకటించారు.

శ్రీ పపాండ్రియోకు అనుకూలంగా సాలోనికాలో మొన్నరాత్రి 20 వేలమంది ప్రజలతో పెద్ద బహిరంగసభ జరిగినదని, శ్రీ నోవాస్ బొమ్మను తగులబెట్టారని వార్తలు అందాయి.

కొత్త ప్రభుత్వంపై విశ్వాసాన్ని ప్రకటించేందుకు పార్లమెంటు వచ్చే గురువారమ, నాడు సమావేశం కాగలదని కొత్త ప్రధాని శ్రీ నోవాస్ ప్రకటించారు.

—:o:—

రాజస్థాన్ శాసన సభ్యుని అరెస్టు

ఉదయపూర్ సంఘటనల సందర్భంగా

జైపూర్, జూలై 22: ఉదయపూర్‌లో పోయిన సోమవారం నాడు పోలీసు కాల్పులకు కారణమైన సంఘటనల సందర్భంగా, రాజస్థాన్ శాసన సభ్యుడు శ్రీ బోడసింగ్‌ను, ఉదయపూర్ పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ భానుకుమార్‌ను అరెస్టు చేశారు.

మొత్తం 59 మందిని అరెస్టు చేశారని అధికార పత్రికా ప్రకటన తెలుపుతున్నది. నిన్న ఉదయం కర్ఫ్యూ ఎత్తివేసిన తర్వాత పెక్కు దుకాణాలు తెరువబడ్డాయనీ, పోలీసులు వీధులలో గస్తీ తిరుగుతున్నారనీ, పరిస్థితి మామూలుగా ఉందని ఆ ప్రకటనలో వివరించారు.

—:o:—

శ్రీ కొత్త రఘురామయ్య

ప్రాగ్, జూలై 23: భారత ప్రభుత్వ పన్నులు సాంకేతిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్న ఇక్కడికి వచ్చారు. 15 రోజులపాటు ఇక్కడ ఉంటారు. జెక్ ఆర్థిక శాఖ ఉద్యోగులతో చర్చలు జరుపుతారు. కొన్ని పరిశ్రమలు సందర్శిస్తారు.

వియత్నాంలో అమెరికా సేనలను హెచ్చించే సూచన

ప్రధాన సలహాదారులతో చర్చలపై త్వరలో జాన్సన్ నిర్ణయం

వాషింగ్టన్, జూలై 22: వాషింగ్టన్ అదనంగా మరికొన్ని సైనికదళాలను పంపాలని అధ్యక్షుడు జాన్సన్ నేడు నిర్ణయం గైకొనడం సంభవమని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

అధ్యక్షుడు జాన్సన్, రక్షణమంత్రి మక్‌నమారా, సైనికదళాల మూడు విభాగాల ప్రధాన సేనానులు వియత్నాం సైనిక పరిస్థితిపై నిన్న సింహావలోకనం జరుపనున్నారు.

రానున్న కొన్నిరోజులపాటు వియత్నాం సమస్యకే అధ్యక్షుడు జాన్సన్ తమ కాలంలో అధిక భాగం వినియోగిస్తున్నారని అధికార ప్రతినిధి అన్నారు.

మక్‌నమారా దక్షిణ వియత్నాంనుంచి నిన్న తిరిగి వచ్చారు. వెంటనే అక్కడి పరిస్థితిపై అధ్యక్షుడు జాన్సన్ తమ సలహాదారులతో సమాలోచనలు ప్రారంభించారు. అయితే వెంటనే నిర్ణయం గైకొన అవకాశం లేదని అధికార ప్రతినిధి నిన్న వివరించారు.

నిన్నటి సమాలోచనలలో రాజకీయ సైనిక, గూఢచారి, కార్యకలాపాల ప్రధాన సలహాదారులు పాల్గొన్నారు.

వియత్నాం సమస్యపై అమెరికా విధానాన్ని గురించిన చర్చలలో తొందరపాటు తగదని దేశములో అభిప్రాయభేదాలున్నట్లు వ్యక్తపడరాదనీ, పార్లమెంటు దిగువసభ రిపబ్లిక్ పక్ష నాయకులు నిన్నరాత్రి విజ్ఞప్తిచేశారు.

వియత్నాంలో యుద్ధాన్ని వ్యాపింపనీయవలదని సెనేటర్ రాబర్ట్ కెనెడీ ఇటీవలచేసిన సూచనను రిపబ్లిక్‌పార్టీ నాయకుడు విమర్శిస్తూ అట్టి సూచనవల్ల వియత్నాం విషయంలో అమెరికాలో అభిప్రాయభేదాలున్నట్లు మావో భావించే అవకాశం ఉన్నదని అన్నారు.

అమెరికా వైమానిక స్థావరాలపై వియట్ కాంగ్ గెరిల్లాలు ఈ వంపత్సరంలో జరిపిన దాడులవల్ల వెయ్యిమందికి పైగా అమెరికన్ సైనికులు మరణించినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ నిన్నరాత్రి ప్రకటించింది.

అమెరికన్‌లను వోడించడానికి ఉత్తర వియత్నాంకు విశేషమైన విధాలా సహాయంచేయగలము అని చైనా అధ్యక్షుడు లీషావ్‌చి నిన్నరాత్రి పెకింగ్‌లో ప్రకటించారు.

శ్రీ కామరాజ్‌కు రు. 131 వేలు సమర్పణ

తంజావూరు, జూలై 22: తంజావూరు జిల్లా ప్రజల తరపున కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌కు ఒక లక్షా ముప్పయి ఒక్కవేల రూపాయల పర్సును నిన్న ఇక్కడ బహూకరించారు.



టి. ఐ. సైకిల్ చైన్ ఉపయోగించి అధిక లాభాన్ని పొందండి

శ్రమ లేకుండా ఎన్నో మైళ్లు పోగలిగేట్టు చేసే టి. ఐ. సైకిల్ చైన్ తన సైకిల్‌కు అమర్చబడి ఉండటం చేతనే యీ అబ్బాయి ఎంతో గర్వ పడుతున్నాడు.

టి. ఐ. సైకిల్ చైన్లు ఇండియాలో తయారయ్యే ఉత్తమ రకపు సైకిళ్లన్నింటికీ వాడబడుతున్నాయి. పాత చైన్లను మార్చి కొత్తవి వెయ్యాల్సినప్పుడుగూడా మొదట టి. ఐ. సైకిల్ చైన్లే ఎన్నుకోబడుతున్నాయి.

1890 నుండి అమెరికాలో అతిగొప్ప రోలర్ చైన్ ఉత్పత్తిదారులలో ఒకరైన డైమండ్ చైన్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ వారి సాంకేతిక సహాయంతో టి. ఐ. సైకిల్ చైన్లు తయారుచేయబడుతున్నాయి.

దృఢత్వానికీ, మన్నికకూ

టి. ఐ. సైకిల్ చైన్లు

ఉత్పత్తిదారులు:

టి ఐ. డైమండ్ చైన్ లిమిటెడ్, మద్రాసు-53

FDS/TID/333/TE



Printed and Published for NageswaraRao Estates (Private Ltd. by S Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone; Vijayawada; 2667 & 2660.